అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:04 సంచిక :344 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం- 27 -ఆగస్టు - 2025

## పరిస్థితులకనుగుణంగా బ్యాంకర్లు తీరు మార్చుకోవాలి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం
- రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై సమీక్ష
- సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు
- ఎస్ఎల్‌బీసీ సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని తెలిపారు
- అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు
- పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలూ చేపట్టాలని సూచించారు



సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్‌హెచ్‌జీ రంగాలకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై 232వ సమావేశంలో సమీక్షించారు. 231 ఎస్ఎల్‌బీసీలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం ఆరా తీశారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చించారు. ఎస్ఎల్‌బీసీ సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని తెలిపారు.

**ఖరీఫ్‌లో ఇప్పటికే సగం గడిచిపోయింది :** రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా

- మిగతా 2 లో

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



- మంత్రులు అనిత, అచ్చెన్న కీలక సూచనలు
- అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీగా కురుస్తున్న వర్షాలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్న హోంమంత్రి అనిత
- శ్రీకాకుళం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు
- వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు ముమ్మరంగా కురుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇప్పటికే పలు చోట్ల భారీ వర్షాలు పడుతుండటంతో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని, అవసరమైతే తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని - మిగతా 2 లో




## రాజస్థాన్‌లో బయటపడ్డ 201 మిలియన్ ఏళ్లనాటి జీవి అస్థిపంజరం!



- రాజస్థాన్ జైసల్మేర్‌లో బయటపడ్డ
- 201 మిలియన్ ఏళ్ల నాటి శిలాజం
- డైనోసార్ల కన్నా పురాతనమైన
- 'ఫైటోసార్' జాతి జీవిగా గుర్తింపు
- దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం
- ఇదే తొలిసారని శాస్త్రవేత్తల వెల్లడి
- భారతదేశ జురాసిక్ శిలల్లో ఈ జాతి
- శిలాజం దొరకడం ఇదే మొదటిసారి
- క్షేత్రస్థాయిలో పూర్తి తవ్వకాలకు సిద్ధమవుతున్న
- జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
- గ్రామస్థుల సమాచారంతో వెలుగులోకి
- వచ్చిన చారిత్రక ఆవిష్కరణ

## ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి

- మారుతి సుజుకీకి చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ
- యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు
- ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూడదన్న ప్రధాని నరేంద్ర మోదీ
- డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని మోదీ అన్నారు



యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని, ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూడదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలని సూచించారు. మన దేశానికి వచ్చే ఇన్వెస్టర్లు ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక అయోమయం కావాలని అన్నారు. ఇందుకోసం అభివృద్ధి ఆధారిత, సుపరిపాలన విధానాలను - మిగతా 2 లో

## అత్యాచారం కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు



- నిందితుడికి 50 ఏళ్ల జైలు శిక్ష
- దళిత మైనర్ బాలికపై అత్యాచారం కేసు
- నిందితుడు మహమ్మద్ ఖయ్యుంపై పోక్సో కేసు నమోదు
- 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు
- జడ్జి రోజా రమణి నిందితుడికి 51 ఏళ్ల జైలు ఎ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు
- అత్యాచార కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ కేసులో పదేళ్లు శిక్ష

## వైద్య రంగంలో కీలక ముందడుగు



- అతి తక్కువ ఖర్చుతో ఐఐటీ మద్రాస్ సరికొత్త ఆవిష్కరణ
- యాంటీబయాటిక్ నిరోధకతను గుర్తించే మైక్రోఫ్లూయిడిక్ పరికరం
- కేవలం 3 గంటల్లోనే ఫలితాలు వెల్లడి
- అతి తక్కువ ఖర్చుతో తయారీ.. చిన్న క్లినిక్‌లలోనూ అందుబాటులోకి
- ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకు సరైన చికిత్స అందించడంలో కీలకం
- స్టార్టప్ ద్వారా వాణిజ్యపరంగా ఉత్పత్తికి ప్రణాళిక

## పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ కీలక ఆదేశాలు

- తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు
- జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని,
- భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన
- జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు
- ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం
- కల్పిస్తున్నదని శుభవార్త చెప్పారు



## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు!

- ఈ నెల 29న మంత్రివర్గ సమావేశం
- ఈ సమావేశాల్లోనే ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ!
- కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు
- శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరిగే అవకాశం ఉంది. ఈ నెల 29న మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. ఆ తరువాత రోజు నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు మొదటి రోజు సభలో సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లోనే - మిగతా 2 లో

## మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం

- ఒక్కరు కాదు ఇద్దరు కాదు 50మందికి అలవాటు
- సూరారంలోని మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం
- 50 మంది విద్యార్థులు డ్రగ్స్ సేవిస్తున్న గుర్తించిన ఈగల్ టీమ్
- వర్సిటీ విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురిని అరెస్టు
- డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితుల్లో ఇద్దరు విద్యార్థులు
- వీరి వద్ద నుంచి ప్యాకింగ్ సామగ్రి, డిజిటల్ తూకం యంత్రం, సెల్‌ఫోన్లు స్వాధీనం
- నైజీరియా వాసి నిక్కు భాస్కర్ అనే వ్యక్తి డబ్బులు పంపినట్లు గుర్తించారు



మేడ్చల్ జిల్లాలోని సూరారంలో మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం రేపింది. 50 మంది విద్యార్థులు డ్రగ్స్ సేవిస్తున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. వర్సిటీ విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురిని అరెస్టు చేశారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితుల్లో ఇద్దరు విద్యార్థులు కాగా, మరో ఇద్దరు జీడిమెట్లకి చెందిన అంబటి గణేశ్, శివకుమార్‌లుగా గుర్తించారు. వీరి వద్ద నుంచి 1.15 కిలోల గంజాయి, 47 గ్రాముల ఓజీవీడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. 50 మంది వరకు డ్రగ్స్ బానిసలు : ఈ విషయం మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసు దర్యాప్తులో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అలాగే వీరి వద్ద నుంచి ప్యాకింగ్ సామగ్రి, డిజిటల్ తూకం యంత్రం, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సూరారం, జీడిమెట్ల,

- మిగతా 2 లో

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నదెవరు




దేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితిని అంచనా వేయడానికి 1978%-%80లో నాటి ప్రభుత్వం మండల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ సిఫారసులను వ్యతిరేకిస్తూ అడ్వానీ కమండల్ రథయాత్ర చేపట్టారు. ఈ యాత్ర వెనుక ఉన్నదెవరో బీసీలకు తెలియదనుకోవడం బీజేపీ భ్రమ. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రెండు (1.విద్యా, ఉద్యోగాలలో, 2. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు) బీసీ బిల్లులకు అసెంబ్లీలో బీజేపీ మద్దతు ఇచ్చింది. కానీ పార్లమెంటులో మాత్రం మద్దతు ఇవ్వకుండా, 9వ షెడ్యూల్‌ను సవరించడానికి అవకాశం లేదంటూ ద్వంద్వ నాటకాలు ఆడుతోంది. ఇది అమిత్ షా ఆడిస్తున్న డ్రామా. నిజంగా బీసీలపై బీజేపీ సానుకూలంగా ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో 9వ షెడ్యూల్‌ను సవరించే అవకాశం ఆ పార్టీయే తీసుకోవాలి. అది కుదరనప్పుడు బీజేపీ నియమించిన గవర్నర్ చేత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్సును తీసుకురావాలి. ఇప్పటికే ఈ అంశమై రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఒక విప్లవ జ్యోతిని రగిలించారు.బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే ఉద్దేశం బీసీ అని చెప్పుకుంటున్న ప్రధానికి, బీజేపీకి లేదు. మండల్ కమిషన్ సిఫారసుల అమలు గురించి చెబుతూ 7, ఆగస్టు 1990లో నాటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్‌లో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. ఇది అగ్రకులాలకు, బీజేపీకి మింగుడుపడలేదు. ఈ వ్యతిరేకతతో మూడు నెలల్లోనే వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ పడగొట్టింది. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీలందర్నీ కాంగ్రెస్ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. కానీ దాన్ని విచ్ఛిన్నం చేసేందుకు 'హిందూ బీసీలు, మైనార్టీ బీసీలు వేరు వేరు' అంటూ కులాన్ని, మతాన్ని బీజేపీ వేరు చేసి చూపిస్తున్నది. బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమే కులాలు, మతాలు వేరు కనిపిస్తున్నాయా? ముస్లింలు మనుషులు కారా! మరి హిందూ మతంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి, క్రిస్టియన్ మతంలో చేరిన అవే కులాలకు రిజర్వేషన్లు ఇస్తున్నప్పుడు, ముస్లింలలో ఉన్న పేదలకు రిజర్వేషన్లు ఇస్తే తప్పేంటి?రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎన్నోసార్లు దాన్ని సవరించారు. ప్రతి ప్రభుత్వమూ ఓట్ల కోసం ఈ విధానాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంది. 50 శాతం పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు దేశంలో అమలవుతాయని 2019లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వానికి, సుప్రీంకోర్టుకు తెలియదనుకోవాలా? ఓబీసీలకు ఒక న్యాయం, అగ్రకులాలకు ఒక న్యాయం ఉంటుందా? ఇదెక్కడి ప్రజాస్వామ్య తీర్పు? ప్రధాని మోదీ మాత్రం తన కులాన్ని ఓసీ నుంచి బీసీగా మార్చుకోవచ్చు కానీ, అసలైన హిందూ ఓబీసీలకు మాత్రం విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్లు ఇవ్వరా?! బీసీ, ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీజేపీ చిత్తశుద్ధితో సహకరించాలి. లేదంటే ముమ్ముందు ఆ పార్టీకి రాష్ట్రంలో రాజకీయ మనుగడే ప్రశ్నార్థకమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

# పరిస్థితులకనుగుణంగా బ్యాంకర్లు తీరు మార్చుకోవాలి

**మొదటిపేజీ తరువాయి –** మారుతున్నాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ ఇవ్వాల్సి ఉందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందని సూచించారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకు వచ్చిందని, నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని వెల్లడించారు. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని, తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు.

**కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి :** అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోందని తెలిపారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అన్నారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందని స్పష్టం చేశారు. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వెల్లడించారు.

**పేదల కోసమే ఆలోచిస్తా :** పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నానని అన్నారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానని గుర్తు చేశారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పని చేయాలని తెలిపారు.

కాగా ఖరీఫ్ సీజన్‌లో రూ. 1,80,540 కోట్ల రుణ లక్ష్యానికిగానూ జూన్ నాటికి రూ. 94,666 కోట్ల



మేర బ్యాంకులు రుణాలను ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ. 985 కోట్ల రుణాల్ని మంజూరు చేశాయి. ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 49,831 కోట్లు, విద్యారంగానికి రూ. 252 కోట్లు, హౌసింగ్?కు రూ. 1,146 కోట్ల రుణాలు మంజూరు చేశాయి. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ. 125 కోట్ల మేర రుణ మంజూరు చేశారు. స్వయం సహాయ సంఘాలకు రూ. 5,937 కోట్లు, ముద్రా రుణాల కింద రూ. 3189 కోట్లు బ్యాంకులు మంజూరు చేశాయి.

# రాజస్థాన్‌లో బయటపడ్డ 201 మిలియన్ ఏళ్లనాటి జీవి అస్థిపంజరం!

**మొదటిపేజీ తరువాయి –**

రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో అరుదైన ఆవిష్కరణ వెలుగుచూసింది. 201 మిలియన్ సంవత్సరాల క్రితం జీవించిన ఒక ప్రాచీన జీవి అస్థిపంజరం బయటపడింది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఇది డైనోసార్ల కంటే పురాతనమైన 'ఫైటోసార్' అనే సరీసృపానికి చెందినది. దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం, భారతదేశంలోని జురాసిక్ కాలం నాటి శిలల్లో ఈ జాతి శిలాజం దొరకడం ఇదే తొలిసారి కావడంతో ఈ ఆవిష్కరణకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది.ఫతేగఢ్ సబ్‌డివిజన్ పరిధిలోని మేఘా గ్రామంలో ఉన్న ఒక చెరువు సమీపంలో గ్రామస్థులకు ఈ శిలాజం కనిపించింది. వారు ఆగస్టు 21న అధికారులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సీనియర్ భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ నారాయణ్ దాస్ ఇని?యా ఆ ప్రాంతాన్ని పరిశీలించి, అది జురాసిక్ కాలం నాటి శిలాజమేనని ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం జోధ్‌పూర్‌లోని జేఎన్‌వీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ వి.ఎస్. పరిహార్ నేతృత్వంలోని బృందం దీనిపై లోతైన అధ్యయనం ప్రారంభించింది.ఈ శిలాజం గురించి డాక్టర్ పరిహార్ మాట్లాడుతూ, "ఇది ఫైటోసార్ జాతికి చెందినది. మొసలి ఆకారంలో ఉండే ఈ సరీసృపాలు డైనోసార్ల కన్నా ముందు, అంటే లేట్ ట్రయాసిక్, ఎర్లీ జురాసిక్ కాలంలో జీవించాయి. దీని పొడవు సుమారు 1.5 నుంచి 2 మీటర్లు ఉంటుంది" అని వివరించారు. ఈ జీవి వెన్నెముకను పరిశీలించినప్పుడు, ఆధునిక మొసళ్లతో బలమైన పోలికలు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ప్రస్తుతం ఈ శిలాజం లభించిన ప్రదేశం చుట్టూ కంచె వేసి రక్షణ కల్పిస్తున్నారు.ఈ ఆవిష్కరణపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) పూర్తిస్థాయిలో తవ్వకాలు చేపట్టి, సమగ్ర అధ్యయనం చేయనుంది. "దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం చాలా కీలకమైన విషయం. ఇక్కడ మరింత లోతుగా తవ్వకాలు జరిపితే ఇతర జీవుల శిలాజాలు కూడా బయటపడే అవకాశం ఉంది" అని డాక్టర్ ఇని?యా అభిప్రాయపడ్డారు.జైసల్మేర్ ప్రాంతం ప్రాచీన జీవుల శిలాజాలకు పెట్టింది పేరు. గతంలో థాయియాత్ సమీపంలో డైనోసార్ల పాదముద్రలు, ఆకల్ గ్రామంలో 180 మిలియన్ సంవత్సరాల నాటి చెట్ల శిలాజాలు లభించాయి. వాటిని ఇప్పుడు 'వుడ్ ఫాసిల్ పార్క్'లో భద్రపరిచారు. ఈ ప్రాంతంలో దొరికిన చారిత్రక అవశేషాల కారణంగా జేఠ్వాయ్ కొండ, థాయియాత్, లాఠీ అనే మూడు ప్రదేశాలను 'డైనోసార్ల గ్రామాలు' అని పిలుస్తారు. ఒకప్పుడు ఇక్కడ జరిగిన మైనింగ్ వల్ల కొన్ని శిలాజాలు ధ్వంసమైనా, ప్రభుత్వం ప్రస్తుతం తవ్వకాలను నిలిపివేసి

# ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి

**మొదటిపేజీ తరువాయి –** రూపొందించేందుకు అన్ని రాష్ట్రాలు పోటీపడాలని కోరారు. గుజరాత్‌లో రెండో రోజు పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, స్వదేశీ మనకు లైఫ్ మంత్రమని అన్నారు. డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 500శాతానికి పెరిగిందని మోదీ అభినందించారు. ముఖ్యంగా మొబైల్ ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయని గుర్తు చేశారు. మేకిన్ ఇండియాకు ఇదో గొప్పరోజని, ఇక్కడ తయారైన వాహనాలు వందలాది దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు."భారత్‌కు అద్భుతమైన ప్రజాస్వామ్య శక్తి ఉంది. ఇంకా మనకు భౌగోళిక పరిస్థితి అదనపు ప్రయోజనం. ముఖ్యంగా భారీ సంఖ్యలో నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ భారత్ సొంతం. ఫలితంగా పరస్పరం ప్రయోజనాలు కలుగుతాయి. జపాన్?కు చెందిన సుజుకీ సంస్థ భారత్?లో తయారీ చేస్తుంది. ఇక్కడ తయారీ చేసిన కార్లను జపాన్?కు తిరిగి ఎగుమతి చేస్తున్నాం. ఇది కేవలం భారత్?-జపాన్? మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచానికి భారత్?పై ఉన్న నమ్మకాన్ని ప్రదర్శిస్తోంది. మారుతీ సుజుకీ లాంటి సంస్థలు మేకిన్? ఇండియాకు ప్రచారకర్తలు. ఇక్కడ రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలు మేడిన్? ఇండియా అని రాసి అనేక దేశాలకు ఎగుమతి అవుతాయి.""గణేశ్ ఉత్సవ్ సందర్భంగా మేక్ ఇన్ ఇండియాలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇవాళ్టి నుంచి దేశీయంగా రూపొందించిన విద్యుత్ వాహనాలు 100 దేశాలకు ఎగుమతి అవుతాయి. విద్యుత్ వాహనాల్లో బ్యాటరీ తయారీ ముఖ్యమైన అంశమని మనందరికీ తెలుసు. కొన్నేళ్ల క్రితం వరకు బ్యాటరీలను దిగుమతి చేసుకున్నాం. విద్యుత్ వాహనాల తయారీని బలోపేతం చేయడానికి భారత్‌లోని బ్యాటరీలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే 2017లో టీడీఎస్‌జీ బ్యాటరీ యూనిట్‌కు శంకుస్థాపన చేశాం. భారత్‌కు ప్రజాస్వామ్య శక్తితో పాటు జనాభా అనుకూలత ఉంది. అధిక సంఖ్యలో నైపుణ్యంతో కూడిన మానవవనరులు అందుబాటులో ఉన్నారు. భారత్‌లో పెట్టుబడి పెడితే భాగస్వామ్యం అయిన ప్రతిఒక్కరికీ లాభదాయకమే" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతకుముందు మారుతి సుజుకీ సంస్థకు చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఈ-విటారాను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. సుజుకీ, తొషిబా, దెన్సో సంస్థలు సంయుక్తంగా నిర్మించిన లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం హన్‌సల్‌పుర్‌లో ఉన్న మారుతి సుజుకీ కార్ల తయారీ యూనిట్‌లో మోదీ కలియతిరిగారు. ఈ-విటారాకు సంబంధించిన విశేషాలతో పాటు ప్లాంట్‌లో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికతను కంపెనీ ప్రతినిధులు మోదీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో పాటు మంత్రులు పాల్గొన్నారు. దేశీయంగా రూపొందించిన ఈ-విటారాను జపాన్ సహా 100కుపైగా దేశాలకు ఎగుమతి చేస్తామని మారుతి సుజుకీ కంపెనీ తెలిపింది. ఐరోపాలో జరిగిన ప్రదర్శనలో మారుతి సుజుకీ సంస్థ తొలిసారి ఈ-విటారాను ప్రపంచానికి పరిచయం చేసింది.

# వైద్య రంగంలో కీలక ముందడుగు

**మొదటిపేజీ తరువాయి –** వైద్య రంగంలో రోగ నిర్ధారణను వేగవంతం చేసే దిశగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), మద్రాస్ పరిశోధకులు ఒక కీలక ముందడుగు వేశారు. బ్యాక్టీరియాపై యాంటీబయాటిక్స్ పనిచేస్తున్నాయో లేదో (యాంటీబయాటిక్ నిరోధకత) కేవలం 3 గంటల్లోనే గుర్తించగల ఒక వినూత్నమైన, చౌకైన పరికరాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణ ద్వారా సరైన సమయంలో రోగులకు సరైన చికిత్స అందించడం సులభతరం కానుంది.ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో యాంటీబయాటిక్ నిరోధకత (ఏఎంఆర్) ఒకటి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సైతం దీనిని ప్రపంచంలోని టాప్ 10 ఆరోగ్య ముప్పులలో ఒకటిగా పేర్కొంది. సాధారణంగా, ఒక ఇన్ఫెక్షన్‌కు ఏ యాంటీబయాటిక్ సరైనదో తెలుసుకోవడానికి చేసే యాంటీబయాటిక్ ససెప్టబిలిటీ టెస్టింగ్ (ఏఎస్‌టీ)కి 48 నుంచి 72 గంటల సమయం పడుతుంది. ఈ జాప్యం వల్ల వైద్యులు కొన్నిసార్లు విస్తృత శ్రేణి యాంటీబయాటిక్స్‌ను వాడాల్సి వస్తుంది. ఇది ఏఎంఆర్ సమస్యను మరింత పెంచుతోంది.దీనిని అధిగమించేందుకే ఐఐటీ మద్రాస్ బృందం ఒక పరికరాన్ని రూపొందించింది. 'ఎలక్ట్రోకెమికల్ ఇంపిడెన్స్ స్పెక్ట్రోస్కోపీ' అనే సాంకేతికత ఆధారంగా ఈ పరికరం పనిచేస్తుంది. ఖరీదైన లోహాలకు బదులుగా, స్క్రీన్-ప్రింటెడ్ కార్బన్ ఎలక్ట్రోడ్‌లతో కూడిన మైక్రోఫ్లూయిడిక్ చిప్‌పై ఇది పనిచేస్తుందని ఐఐటీ మద్రాస్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. పుష్పవనం తెలిపారు. ఈ విధానం వల్ల పరికరం తయారీ ఖర్చు గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రత్యేక నైపుణ్యం లేని సిబ్బంది కూడా దీనిని సులభంగా ఉపయోగించవచ్చని ఆయన వివరించారు.ఈ పరికరం వేగంగా ఫలితాలు ఇవ్వడంతో పాటు, తక్కువ ఖర్చుతో కూడుకున్నది కావడంతో చిన్న క్లినిక్‌లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో సైతం వినియోగించడానికి అనువుగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులకు ఇది ఎంతో మేలు చేస్తుందని, సరైన సమయంలో సరైన యాంటీబయాటిక్స్‌ను సూచించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని వారు పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రతిష్ఠాత్మక 'నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.ప్రస్తుతం ఐఐటీఎం ఇన్‌స్టిట్యూట్ హాస్పిటల్‌తో కలిసి క్లినికల్ వాలిడేషన్ చేస్తున్నామని, ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత తమ స్టార్టప్ 'కాపాన్ అనలిటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్'

# మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం

**మొదటిపేజీ తరువాయి –**

మహీంద్ర యూనివర్సిటీలో దాడులు నిర్వహించి విద్యార్థులు మహ్మద్ అషార్ జావీద్ ఖాన్, నేవీల్ టాంగ్ బ్రామ్‌తో పాటు జీడిమెట్లకి చెందిన అంబటి గణేశ్, శివకుమార్‌లను ఈగల్ టీమ్ అరెస్టు చేసింది. నిందితుల ఫోన్లు పరిశీలించగా దాదాపు 50 మంది డ్రగ్స్ కొనుగోలుదారుల సమాచారం లభించిందని పోలీసులు చెప్పారు. యూనివర్సిటీ హాస్టల్ పరిసరాల్లో సేకరించిన సమాచారం మేరకు ఇద్దరు విద్యార్థులు డ్రగ్స్ అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు.ఏటీఎం ద్వారా పేమెంట్ : ఇటీవల పోలీసులు ఓ డ్రగ్ రాకెట్‌ను పట్టుకున్నాడు. రాజేశ్ ఎంటర్ ప్రైజెస్ నుంచి మల్నాడు యజమాని సూర్యకు డ్రగ్స్ పార్సిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ డ్రగ్స్ కేసులో డెలివరీ బాయ్స్‌ను ఈగల్ టీమ్ విచారించింది. దినేశ్ పేరుతో మరో రెండు డ్రగ్ పార్శిళ్లను పోలీసులు గుర్తించారు. వర్సిటీలో ఉండే దినేశ్‌కు రెండుసార్లు పార్శిళ్లు వచ్చినట్లు గుర్తించగా, నైజీరియా వాసి నిక్‌కు భాస్కర్ అనే వ్యక్తి డబ్బులు పంపినట్లు గుర్తించారు. ఆ డబ్బును ఏటీఎం డిపాజిట్ మెషీన్ ద్వారా నిక్‌కు విద్యార్థులు పంపిస్తున్నారు. లావాదేవీలను పరిశీలించి వర్సిటీలో సుమారు 50 మంది డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించారు.

**మల్నాడు రెస్టారెంట్ అడ్డాగా దందా :**

ఇప్పటికే కొంపల్లిలోని మల్నాడు డ్రగ్స్ కేసులో ఇద్దరిని అరెస్టు చేయగా, ఏ4 హర్షతో పాటు మరొక నిందితుడిని ఈగల్ టీమ్ అరెస్టు చేసింది. ప్రధాన నిందితుడు సూర్యతో కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు అతడిని గుర్తించారు. ఇటీవలే డ్రగ్స్ విక్రయిస్తూ మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పట్టుబడ్డాడు. నగరంలోని పలు పబ్బుల్లో డ్రగ్స్ పార్టీలను హర్ష, సూర్య నిర్వహిస్తూ వస్తున్నారు. మలుగులోని ఫాంహౌస్‌లోనూ తరచూ డ్రగ్స్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు మరో నలుగురిని అరెస్టు చేశారు.డ్రగ్స్ కేసుల్లో పోలీసుల పుత్రులు! : కొంపల్లిలోని మల్నాడు డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ దర్యాప్తు కొనసాగుతోంది. ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ వేణుగోపాల్ కుమారుడు రాహుల్ తేజ వ్యవహారంపై అధికారులు ఆరా తీస్తున్నారు. రాహుల్ తేజకి మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో అరెస్టు అయిన సూర్యతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉన్నాయి. నిజామాబాద్‌లో గతేడాది నమోదైన డ్రగ్స్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న రాహుల్ తేజ్ పరారీలో ఉన్నాడు. రాహుల్?, సూర్య, హర్ష కలిసి డ్రగ్స్ బిజినెస్ చేస్తున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇప్పటికే అరెస్టయిన మోహన్ సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ

# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి –** తెలిపారు. అంతేకాక, ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లు వంటివి వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు.మరోవైపు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో వర్షపాతం పెరుగుతుండటంతో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఆయన ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జలవనరుల శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులతో కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# అత్యాచారం కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు



**మొదటిపేజీ తరువాయి –** నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దళిత మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 50 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. జిల్లాలోని తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యుంపై నమోదైన ఫోక్సో కేసు విచారణ పూర్తి కాగా, జడ్జి రోజా రమణి నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో మహమ్మద్ ఖయ్యుంపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగాయి. అత్యాచార కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ కేసులో పదేళ్లు, సెక్షన్ 506 కేసులో మరో ఏడాది శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు కఠిన శిక్షలు అవసరమని, ఈ తీర్పు సమాజానికి హెచ్చరికగా నిలవాలని జడ్జి రోజా రమణి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ కీలక ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి రేవంత్ విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడలా వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినా యకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని శుభవార్త చెప్పారు.

## ఈ నెల 30 నుంచి

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు!

**మొదటిపేజీ తరువాయి –** ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై చర్చ :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆరోజు కేబినెట్ భేటి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చించిన తరువాతే రిపోర్టుపై తుది నిర్ణయం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చల సారాంశం ప్రకారం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్న ఆయన జస్టిస్ ఘోష్? కమిషన్? నివేదికలోని సలహాలు, సూచనలను ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని కుండబద్దలు కొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను శాసన సభలో పెట్టి చర్చించిన తరువాత చర్యలు మొదలుపెడతారా లేదంటే చర్యలు ప్రారంభించి దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చిస్తారా అని ఆగస్టు 22న హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణలో ఇదే కీలకమని, దీనిపై ఈ స్పష్టత లేకుండా తామేమీ చెప్ప జాలమని స్పష్టం చేసింది.

**యూరియా కొరతపై చర్చ :** రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికార, ప్రతిపక్ష నాయకులు వాదోపవాదనలో చేసుకుంటున్నారు. యూరియా కోసం రైతులు పడే కష్టాల గురించి అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల కురిసిన జోరు వర్షాలకు సాగుపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అంతకుముందే నాటేసుకున్న రైతులు ఎరువు కోసం దుకాణాల వద్ద ఎదురుచూస్తున్నారు. అరకొరగా వస్తున్న యూరియా పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

**వర్షాలపై చర్చ :**

రాష్ట్రంలో కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు సైతం నష్టాల పాలయ్యారు. వర్షాకాలంలో ప్రభుత్వం చేపట్టాల్సిన సహాయక చర్యలపై చర్చించే అవకాశం ఉంది.

**మాగంటి గోపీనాథ్‌కు సంతాపం :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్ 8న మృతి చెందారు.గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, ఆ రోజు ఉదయం 5.45 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# సంపాదకీయం

## సుప్రీం సందిగ్ధత ఎన్నికలకు శాపం

ఎన్నికల కమిషన్ (ఈసీ) ఇంతగా వివాదాస్పదమై పలచనైపోయిన సందర్భం ఇంతకుముందు ఎప్పుడూ లేదనుకుంటాను. ఒకవైపు ఎన్నికలు చేరువలో ఉన్న బిహార్‌లో ఉన్నట్టుండి ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో చేపట్టిన కార్యక్రమం అభాసుపాలవుతున్నది. ఇంకొకవైపు ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పరిశోధించి బయటపెట్టిన భారీ దొంగ ఓట్ల బండారం ప్రజాస్వామ్యానికి పెనుముప్పును సూచిస్తూ కమిషన్ తలదించుకోవలసిన పరిస్థితిని కలిగించింది. ఈ రెండు ఉదంతాల్లోనూ అది కేంద్ర పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారిపోయింది. ఏ పార్టీ, లేదా ఏ శక్తి, వ్యక్తి ఒత్తిడికీ లొంగకుండా సర్వ స్వతంత్రంగా పని చేయడానికే ఈసీకి రాజ్యాంగ హోదా కల్పించారు. ఎన్నికల నిలువుటద్దంలో ప్రజల తీర్పును యథాతథంగా ప్రస్ఫుటింపజేయవలసిన గురుతర బాధ్యతను రాజ్యాంగ నిర్మాతలు దీనికి అప్పగించారు. అందుకు విరుద్ధంగా అది డూడూ బసవన్న అయిపోవడం ఎంతో ఆవేదన కలిగిస్తున్నది. శేషన్ హయాంలో మితిమించిన కాఠిన్యం, ఇప్పుడు శ్రుతిమించిన దాసోహం. ప్రజాస్వామ్యంలోని సున్నితత్వాన్ని హరించిన శేషన్‌ను భరించగలిగాం గాని, జ్ఞానేశ్ వెన్నెముకలేమి దుర్భరంగా ఉన్నదని ప్రజలు, విజ్ఞులు వాపోతున్నారు. రాజ్యాంగం 324 అధికరణ ఎన్నికల సంఘానికి ప్రాణం పోసింది. ఈ ఆర్టికల్ ప్రకారం పార్లమెంట్‌కు, రాష్ట్రాల శాసనసభలకు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు నిష్పాక్షిక, నిర్భయ వాతావరణంలో ఎన్నికలు జరిపించడం ఎన్నికల కమిషన్ ప్రధాన బాధ్యత. ఇంకా ఆయా ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సిద్ధం చేయడం, ఎన్నికల్లో పార్టీలకు ప్రవర్తనా నియమావళి (కోడ్) విడుదల చేయడం, అభ్యర్థుల ప్రచార ఖర్చుపై పరిమితి విధించడం, ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల వంటి ఆధునిక సాంకేతిక సాధనాలను ప్రవేశపెట్టడం, నోటా మాదిరి విధానాలను చేర్చి ప్రజాస్వామ్య నైశిత్యానికి పదునుపెట్టడం, అభ్యర్థుల క్రిమినల్ నేపథ్యాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం ఎన్నికల కమిషన్‌కు గల ఇతర అధికారాలు. ఈ కమిషన్ 1950లో నెలకొన్నది. 1989లో ఓటింగ్ కనీస వయసును 21ఏళ్లకు బదులు 18 సంవత్సరాలు చేశారు. అప్పుడు తొలిసారిగా ఏకసభ్య కమిషన్ ముగ్గురు సభ్యుల వ్యవస్థగా మారింది. ఎన్నికల కమిషనర్లకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఉండే జీతభత్యాలు, సర్వీస్ నిబంధనలు వర్తిస్తాయి. ఎన్నికల నిష్పాక్షికతను కాపాడి ఓటు పవిత్రతకు భంగం వాటిల్లకుండా చూడవలసిన అవసరాన్ని గుర్తించి ఎన్నికల సంఘాన్ని ఇంతటి ఉన్నత స్థానంలో ఉంచారు. ఇప్పుడు అందుకు విరుద్ధమైన పరిస్థితులు తలెత్తడం ఆందోళనకరం. ఎన్నికల కమిషన్ ఎంత నిష్పక్షపాతంగా ఉండాలో సుప్రీంకోర్టు అనేకసార్లు విశదీకరించింది. ఇంత ప్రాధాన్యం కలిగిన ఎన్నికల కమిషన్‌కు కమిషనర్లను నియమించే ప్రక్రియ చాలా కాలం పాటు కేంద్ర ప్రభుత్వం గుప్పెట్లో ఉంది. దానికి స్వస్తి చెప్పేందుకు సుప్రీంకోర్టు సాగించిన ప్రశంసాపాత్రమైన కృషి విఫలమై తిరిగి కేంద్రం గుత్తాధిపత్యానికే దారితీసింది. ఇదే ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్‌ను ఏరికోరి నియమించుకునే అధికారాన్ని మోదీ ప్రభుత్వానికి ఇచ్చింది. ఎన్నికల కమిషనర్లుగా సీనియర్ ఐఏఎస్‌లను, కేంద్ర కేబినెట్ సెక్రటరీలుగా పనిచేసిన వారిని, ఆ స్థాయి ఇతరులను నియమించేవారు. అందుబాటులోని ఇటువంటివారిలో తమకు ఇష్టులైన వ్యక్తులను సీఈసీలుగా, ఈసీలుగా ప్రధానమంత్రులు సిఫారసు చేయడం, వారిని రాష్ట్రపతి నియమించడం ఆనవాయితీగా చాలాకాలం పాటు కొనసాగింది. అయితే ఈ విధానాన్ని సవాలు చేస్తూ 2015లో రిటైర్డ్ ఐఏఎస్ అనూప్ బరన్వాల్ దాఖలు చేసిన జనహిత వ్యాజ్యం ఈ వ్యవహారాన్ని కీలకమైన మలుపు తిప్పింది. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ, ఎవరి జోక్యానికీ అతీతంగా, పారదర్శకంగా ఉండేలా చూడాలని ఈ పిటిషన్‌లో కోరారు. అప్పటికున్న నియామక విధానం ఎన్నికల స్వచ్ఛతను, నిష్పాక్షికతను హరిస్తున్నదని పిటిషనర్ వాదించారు. వాస్తవానికి ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి అనుసరించవలసిన పద్ధతిని నిర్దేశిస్తూ పార్లమెంటు ప్రత్యేక చట్టాన్ని చేయాలని రాజ్యాంగం 342(2) 53(3)(బి)లు సూచిస్తున్నాయి. అటువంటి చట్టం లేకపోవడాన్ని ఆసరా చేసుకుని కేంద్ర పాలకులు ఇంతటి ముఖ్యమైన విషయంలో నిరంకుశంగా వ్యవహరిస్తూ వచ్చారు. ఈ కేసును విచారణకు స్వీకరించిన జస్టిస్ కేఎం జోసెఫ్ ఆధ్వర్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 2023లో తీర్పు ఇచ్చింది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి తగినవారిని రాష్ట్రపతికి సిఫారసు చేయడానికి ప్రధాని, ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)తో ఒక కమిటీని వేయాలని స్పష్టం చేసింది. పార్లమెంటు ఒక చట్టం చేసేవరకు ఈ కమిటీ కొనసాగాలని చెప్పింది. స్వేచ్ఛతో కూడిన, స్వచ్ఛమైన ఎన్నికలకు నిష్పాక్షిక సీఈసీ అత్యంత అవసరమన్న ధర్మాసనం సందేశానికి విరుద్ధంగా కేంద్రం అతి తెలివిని ప్రదర్శించింది. కమిషనర్లుగా నియామకానికి తగినవారిని సిఫార్సు చేసే కమిటీ నుంచి సీజేఐని తొలగిస్తూ పార్లమెంటు చేత చట్టం చేయించింది. ఈ చట్టం ప్రకారం ప్రధాని, ఒక కేంద్రమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకానికి పేర్లను సిఫారసు చేస్తుంది. ఆ విధంగా కేంద్ర పాలకులు ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో తమ నిరంకుశ నిర్ణయానికి దారి చేసుకున్నారు. ఈ చట్టాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ మధ్యప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయా ఠాకూర్ 2024 జనవరిలో సుప్రీంకోర్టులో దావా దాఖలు చేశారు. ఆ తర్వాత 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్' దీనిని (ఎడిఆర్) సవాలు చేసింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాల ధర్మాసనం ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించింది. కానీ కేంద్ర చట్టంపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది.

# ఈ మారణహోమం ఆగేదెలా?



'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలే కదా...' అన్నాడు గ్రేటర్ నోయిడాలో భార్యను హత్యచేసిన తర్వాత విపిన్ భాటీ అనే యువకుడు. బహుశా హైదరాబాద్‌లోని మేడిపల్లిలో గర్భిణిగా ఉన్న భార్యను గొంతు కోసి చంపి, మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోసి మూసీ నదిలో పడేసిన మహేందర్‌రెడ్డిని అడిగినా... భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో రెండేళ్లపాటు భార్యను మానసికంగా, శారీరకంగా హింసించి తిండి కూడా పెట్టకుండా మాడ్చి ఆమె మరణానికి కారణమైన నరేశ్‌బాబును అడిగినా... పెళ్లయిన మూడు నెలలకే భార్యను ఊపిరాడకుండా చేసి చంపేసిన వరంగల్ జిల్లాలోని గణేశ్‌ను అడిగినా... మహబూబ్‌నగర్ జిల్లాలో భార్యను హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేసిన శ్రీశైలంను అడిగినా ఇదే చెబుతాడు. కేవలం రెండు మూడు రోజుల వ్యవధిలో వేర్వేరు చోట్ల జరిగిన ఈ ఘటనలు సమస్య తీవ్రతను చాటుతున్నాయి. అదనపు కట్నం కోసమో, అనుమానంతోనో, తమకన్నా అధికంగా సంపాదిస్తున్నదనో భార్యల్ని హింసించడం, హతమార్చటం సర్వసాధారణంగా మారింది. అందుకే 'భార్యాభర్తలన్నాక ఇదంతా మామూలేగా...' అనగలిగాడు విపిన్. ఈ ఉదంతాలన్నిటిలో మధ్యవర్తులు రాజీ చేశారని, అంతా బాగానే ఉందనుకున్నామని, ఇంతలోనే ఘోరం జరిగి పోయిందంటూ తల్లి తండ్రులు బావురుమనటం చూస్తాం. ఒకపక్క ఐపీసీ సెక్షన్ 498%-%ఏ దుర్వినియోగానికి గురవుతున్నదంటూ పదేళ్ల క్రితం మొదలైన అలజడి పర్యవసానంగా 2014లో అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీచేసింది. అటు తర్వాత అరెస్టులు తగ్గిపోయాయనీ, ఇది బాధిత మహిళలకు మరింత సమస్యాత్మకంగా మారిందనీ మహిళా సంఘాలూ, హక్కుల సంఘాలూ అభ్యంతరాలు చెప్పినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు 498%-%ఏ భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లో సెక్షన్ 85గా వచ్చిచేరింది. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) నివేదికల్లో ప్రస్తావించే వరకట్నం వేధింపు కేసుల సంఖ్య, వాటిల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలవుతున్న వైనం చూపి రాజీకి వీలున్న నేరం (కాంపౌండబుల్ అఫెన్స్)గా మార్చాలని గతంలో ప్రయత్నాలు జరిగినా మహిళా ఉద్యమాలతో కేంద్రం వెనక్కి తగ్గింది. సమాజంలోనైనా, కుటుంబా ల్లోనైనా మహిళలపై ఇలాంటప్పుడు నలుమూలల నుంచీ వచ్చే ఒత్తిళ్లు ఏ విధంగా ఉంటాయో అందరికీ తెలుసు. భర్త పూర్తిగా మారిపోయాడనీ, ఇకపై జాగ్రత్తగా మసలుకుంటాడనీ ఒత్తిళ్లు తెస్తే సులభంగా కరిగిపోయే భార్యలు కోకొల్లలు. భర్తపై కేసు పెట్టిందని చిన్నచూపు చూసే సమాజం, ఎలాగోలా కాపురాన్ని నిలబెట్టుకోవాలని అయినవారు బతిమాలటం, చంటిపిల్లలతో కోర్టుల చుట్టూ తిరగకతప్పని స్థితి, ఒంటరి మహిళగా బతకటం కష్టమన్న భయాందోళనలూ స్త్రీలు రాజీపడక తప్పనిస్థితిని కల్పిస్తున్నాయి. విచారణ పూర్తవుతున్న దశలో మాట మార్చటంవల్ల కేసులు వీగిపోతున్నాయి. దారుణ మేమంటే... కన్నకూతురిని హతమార్చాడన్న కోపం కూడా లేకుండా కొన్నిసార్లు తల్లితండ్రులు రాజీ పడుతున్నారు. డబ్బుల వల్లనో, బెదిరింపుల వల్లనో వెనక్కి తగ్గుతున్నారు. దేశంలో సామాజిక కట్టుబాట్లూ, సంప్రదాయాలూ మహిళల్ని కట్టిపడేసినంతగా మగవాళ్లను పట్టించుకోవటం లేదు. పర్యవసానంగానే ఈ హింసాత్మక ఘటనలు పదే పదే జరుగుతున్నాయి. జరుగుతున్న హింసతో పోలిస్తే పోలీస్ స్టేషన్లకూ, కోర్టులకూ వెళ్లే ఉదంతాల సంఖ్య అత్యల్పం. కులం పేరిట, మతం పేరిట 'పెద్దలు' రంగంలోకి దిగి భర్తను మందలించినట్టుగా, అతడు మారాడన్నట్టుగా చూపించి ఇకపై సమస్యలు రావని హామీ ఇస్తున్నారు. ఇప్పుడు కన్నుమూసిన యువతుల్లో అనేకులు ఆ నరకకూపాల్లోకి మళ్లీ ప్రవేశించి ప్రాణాలు కోల్పోయినవారే. ఇలాంటివి జరిగినప్పుడు గతంలో రాజీకి ప్రయత్నించిన 'పెద్దల్ని' కూడా బాధ్యులుగా చేరిస్తే తప్ప ఈ మారణ హోమం ఆగదు. దౌర్జన్యం చేయటం, హింసించటం చట్టం దృష్టిలో నేరం. ఆ నేరాన్ని పోలీసుల వరకూ పోనీయకుండా చేసి, నోళ్లు మూయించి రాజీకి ప్రయత్నిస్తున్న వారు కూడా నేరంలో భాగస్వాములే అని గుర్తించాలి. అసలు 2022 తర్వాత ఎన్‌సీఆర్‌బీ నివేదికలు కేంద్రం వెలువరించటం లేదు. కనీసం పోలీసుల వరకూ వస్తున్న కేసుల గణాంకాలైనా తెలియక పోతే సమాజాన్ని పీడిస్తున్న సమస్యపై కఠిన చట్టాలతోపాటు ఇతరత్రా ఏం చేయాలో ఆలోచించటం ఎలా సాధ్యం? విపిన్ లాంటివాళ్లు భార్యల్ని హింసించడం మామూలే అన్న ధోరణికి పోవటాన్ని చూసైనా తీరు మార్చుకోవాలి. మౌనంగా ఉండిపోయి మనమంతా పరోక్షంగా ఆ నేరాల్లో భాగస్వాములమవుతున్నామని గుర్తుంచుకోవాలి.

# విద్యారంగం విధ్వంసం-భవిష్యత్తు ప్రశ్నార్థకం



సమాజం సంస్కరించబడాలన్నా, సమసమాజ స్థాపన జరుగాలన్నా, సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలు అభ్యున్నతి సాధించాలన్నా ఒక్క విద్యతోనే సాధ్యం. కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూజారి లేని గుడిలా, పంతులు లేని బడిలా తయారైంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య లభించక, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు కట్టలేక అనేక మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఒక్కో రంగాన్ని సంస్కరిస్తూ విద్యారంగంలో సమూల మార్పుల కోసం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విప్లవాత్మక అడుగులు వేసింది. వేయి గురుకులాలు, మోడల్ స్కూళ్లు కట్టించి కొత్త ప్రయత్నం చేసింది. మహాత్మా జ్యోతిబా ఫూలే విదేశీ విద్యా నిధి, ముఖ్యమంత్రి విదేశీ స్కాలర్‌షిప్ పథకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పేరుతో విదేశీ విద్యను అభ్యసించాలన్న ఎందరో పేద, మధ్యతరగతి విద్యార్థుల కలను సాకారం చేసింది. అలాగే అందరికీ కలలాంటి మెడికల్ విద్యను చేరువ చెయ్యడానికి జిల్లాకో మెడికల్ కాలేజీని నిర్మించింది. కానీ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో మొదటి దఫా ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత చెల్లించకపోవడంతో అర్ధాంతరంగా చదువులు ఆపేసి సొంతగడ్డకు తిరిగొస్తున్నారు. గురుకులాల్లో కలుషిత ఆహారం, ఒత్తిడి ఇతర కారణాల వల్ల ఇప్పటికే వందకుపైగా చిన్నారులు మరణించారు. రెండేండ్ల రేవంత్ పాలనలో వెయ్యికి పైగా డిగ్రీ కాలేజీలు, రెండు వేల ప్రభుత్వ పాఠశాలలు మూసేశారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పూర్తిగా కనుమరుగైంది. ఇదీ కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనత. సీఎం రేవంత్ గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఏడాదికోసారి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నెల నెలా చెల్లిస్తామన్నారు. కానీ, ఆ మాటలు నీటిమూటలయ్యాయి. ఆ నిర్ణయంపై ఇప్పటివరకు కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో పేరుగాంచిన కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ వంటి విశ్వవిద్యాలయాలు సైతం సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నామని ప్రకటించి ఇప్పటికి ఐదు సార్లు వరుసగా పరీక్షలు వాయిదా వేశాయి. ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకొకటి ఉంటుందా? స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా ఉండి కూడా సకాలంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల ఇంటర్ పూర్తయిన విద్యార్థులు డిగ్రీ లేదా బీటెక్‌లో చేరాలన్నా, డిగ్రీ పూర్తయి పీజీలో చేరాలన్నా, ఇంకేదైనా పై చదువులు చదువాలన్నా తమ సొంత డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవలసిన దుస్థితి దాపురించింది. ఆఖరికి ప్రభుత్వ కళాశాలలు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ జమ కాకపోవటంతో విద్యార్థులు, తల్లిదండ్రుల ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇలా అనేక సమస్యల వల్ల ఏకంగా ఒక జనరేషన్ విద్యార్థులు మొత్తం ఆగమయ్యే పరిస్థితి దాపురించింది. దేశ నిర్మాణానికి ఎంతో కీలకమైన విద్యారంగాన్ని ఇంతగా నిర్లక్ష్యం చేయడం అత్యంత దారుణం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి.

# రచ్చకెక్కుతున్న రాజ్యాంగ వ్యవస్థలు



దేశానికి మూల స్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహక వ్యవస్థలు ఇటీవల తరచూ వివాదాస్పదమవుతున్నాయి. ఆ వ్యవస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దలు కొందరు గతి, శ్రుతి తప్పి వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తితో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఆదర్శప్రాయంగా ఉండవలసినవారు పరిధులను అతిక్రమిస్తున్నారు. వారికి రాజ్యాంగపరంగా సంక్రమించిన స్వతంత్ర ప్రతిపత్తి, విచక్షణాధికారాలు దారి తప్పుతున్నాయి. వరుసగా సంభవిస్తున్న ఈ అవాంఛనీయ పరిణామాలు పౌర సమాజాన్ని కలవర పరుస్తున్నాయి. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవానికి సార్థకత లేకుండా పోతుందేమోనని భయమవుతున్నది. గత మే నెలలో సాక్షాత్తు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ న్యాయస్థానాలపై విరుచుకుపడిన తీరు ప్రజలను నిరుత్తరులను చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి నివేదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆమోదముద్ర వేయకుండా విపరీతమైన కాలయాపన చేయడాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం దాకా వెళ్లింది. ఈ నేపథ్యంలో సుప్రీం తీర్పు చెప్తూ రాష్ట్రపతి ముందుకువచ్చిన బిల్లులపై మూడు నెలల్లోపు, రాష్ట్రపతికి నివేదించాల్సిన బిల్లులపై గవర్నర్ నెలలోపు నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసిం ది. లేకుంటే ఆ బిల్లులు గవర్నర్ లేదా రాష్ట్రపతి ఆమోదం పొందినట్టుగానే భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. వివిధ రాష్ట్రాలలో ఆయా అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులు చట్టరూపం దాల్చే క్రమంలో తలెత్తుతున్న విపరీత ధోరణులకు ఇదొక హెచ్చరిక. అంతేకాదు, తిరిగి రెండవసారి అసెంబ్లీ పంపిన బిల్లు గవర్నర్ ఆమోదించాల్సిందేనని తీర్పుచెప్పింది. ఈ తీర్పు మమ్మాటికీ సమంజసమైనది. కానీ, ఈ తీర్పు ఎందుకనో ఏ మాత్రం సంబంధం లేని అప్పటి రాజ్యసభ అధ్యక్షుడు, ఉపరాష్ట్రపతి అయిన జగదీప్ ధన్‌కడ్‌కు అసహనాన్ని కలిగించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్-142 ప్రకారం న్యాయవ్యవస్థకు సంక్రమించిన అధికారాలు ప్రజాస్వామ్య శక్తులపై అణ్వాయుధ క్షిపణి కాకూడదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో దొరికిన నోట్ల కట్టల వ్యవహారం సంగతేమిటని ఎదురుదాడికి దిగారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న ధన్‌కడ్ సుప్రీంకోర్ట్ తీర్పుపై ఆ స్థాయిలో స్పందించిన వైనం ఒక సంచలనాన్ని సృష్టించింది. విశేషమేమంటే పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా ధన్‌కడ్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ముప్పు తిప్పలు పెట్టా రు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిరూపమైన చట్టసభలు లేదా సభ్యులు వివిధ సందర్భాల్లో స్పీకర్, గవర్నర్ చర్యలపై కోర్టులను ఆశ్రయించే దారులు నానాటికి విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ముంబైలో మహారాష్ట్ర బార్ కౌన్సిల్ సభలో మాట్లాడుతూ%ఔ% చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థల మధ్య సమన్వయం ఉండాలని ఆ మూడింటికంటే రాజ్యాంగం సర్వోన్నతమైనదని స్పష్టం చేశారు. చట్టసభలకు సంబంధించి ఇటీవల సుప్రీం వెలువరించిన రెండు సంచలన తీర్పులకూ కేం ద్ర బిందువు తెలంగాణ కావడం విశేషం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది అధికార కాంగ్రెస్ వైపు జారుకున్న వివాదం ఒకటైతే, గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామక ఉదం తం రెండవది. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఫిర్యాదులు అంది నెలలు గడుస్తున్నా ఉలు కు పలుకు లేకపోవడంతో బీఆర్ఎస్ న్యాయస్థానాలను ఆశ్రయించింది. ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేల వివాదంపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఇక తెలంగాణ స్పీకర్ నిర్ణయం కోసం దేశ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమిస్తూ గవర్నర్ జారీచేసిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు ఇటీవల రద్దుచేసింది. ఈ వ్యవహారంలో గవర్నర్ చర్య పట్ల కోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, ఈ కేసులో వెలువడే తుది తీర్పు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల చరిత్రలో కొత్త అధ్యాయం కాగలదని న్యాయ నిపుణులు ఆశిస్తున్నారు. దేశ చరిత్రలో అధికారం కోసం, రాజకీయాల కోసం జరిగే పార్టీల పెనుగులాటలో దశాబ్దాలుగా తలదూరుస్తున్న గవర్నర్ల అసెంబ్లీ స్పీకర్ల పాత్ర తరచుగా వివాదాగ్రస్థమవుతున్నది. గవర్నర్లను నియమించేది రాష్ట్రపతి అయినప్పటికీ నిర్ణయించేది కేంద్ర మంత్రివర్గం. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాలు తమ పార్టీకి చెందినవారికి లేదా విధేయులకు రాజకీయ పునరావాసంలో భాగంగా గవర్నర్‌ల నియామకాలు చేస్తున్నాయి. రాజకీయాలకు అతీతమైన పెద్ద మనుషులను గవర్నర్లుగా నియమించాలన్న సర్కారియా కమిషన్ సిఫారసు అటకెక్కింది. పూర్వాశ్రమ రాజకీయ వాసనలు వదలని గవర్నర్లు తమ చర్యలతో యథాశక్తి స్వామిభక్తిని ప్రకటిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న వారి సమూహంలో లేని పార్టీల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను సతాయించే కొందరు గవర్నర్ల వ్యవహార శైలి నిరంతరంగా వివాదాలకు కారణమవుతున్నది. ఎన్నికైన మరుక్షణం నుంచి అసెంబ్లీలో అందరి పెద్దగా మన్ననలు పొందాల్సిన స్పీకర్ నిర్ణయాలు వివిధ సందర్భాల్లో తీవ్ర వివాదాలకు దారితీశాయి. పూర్వాశ్రమ రాజకీయ సంబంధాలను పూర్తిగా తెంచుకోలేని బలహీనత స్పీకర్ వ్యవస్థను వెంటాడుతున్నది. ఈ అనర్థాలకు మరో కారణం స్పీకర్లకు, గవర్నర్లకు సంక్రమించిన విచక్షణాధికారం. ఆ అధికారానికి హేతుబద్ధమైన పరిధి, పరిమితి ఉంటే బాగుండేది. రాజ్యాంగ నిర్మాతలు స్పీకర్, గవర్నర్ వ్యవస్థలకు అపారమైన గౌరవం ఇచ్చారు. వారిపై నమ్మకం ఉంచారు. అందుకనే విచక్షణాధికారాల లోతుల్లోకి పోలేదు. ముందు కాలాలలో ఇలా రకరకాల వైపరీత్యాలు సంభవిస్తాయని వారనుకోలేదు. ఇంత జరిగినా కేంద్రం సుప్రీం కోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేస్తూ బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ల నిర్ణయాలకు కాల పరిమితి విధించడం తగదని నివేదించింది. దేశంలోని అత్యున్నత రాజ్యాంగవ్యవస్థల మధ్య వైవిధ్యం సరే, వైరుధ్యం మంచిది కాదు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విచక్షణాధికారాల విషయంలో సమంజసమైన విధివిధానాల రూపకల్పనకు పార్లమెంటు ఒక రాజ్యాంగ సవరణకు ముందుకురావాలని ప్రజాస్వామ్య ప్రియులు, న్యాయశాస్త్ర కోవిదులు కోరుకుంటున్నారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ ప్రభుత్వం కేసు నుంచి నిన్నమొన్నటి తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపు, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకం కేసుల వరకు వివిధ కీలక సందర్భాల్లో కోర్టులు ఒక అడుగు ముందుకువేసి ప్రజాస్వామ్యాన్ని పదిలపరిచాయి. త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తొలగించిన 65 లక్షల ఓటర్ల వ్యవహారంలో వివరాలు కోరుతూ సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌కు జారీచేసిన ఆదేశాలు దేశవ్యాప్తంగా పెను దుమారం సృష్టిస్తున్నాయి. ఏదేమైనా రాజ్యాంగ వ్యవస్థలు రచ్చకెక్కడం, న్యాయవ్యవస్థను బలహీనపరచాలనుకోవడం దేశానికి క్షేమదాయకం కాదు. కొసమెరుపు: ఇటీవల తమిళనాడులోని మనోన్మణియన్ సుందరనార్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో జీనా జోసెఫ్ అనే విద్యార్థిని గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడానికి నిరాకరించారు. అదేమని మీడియా ప్రశ్నించగా, 'గవర్నర్ తమిళనాడు రాష్ట్రానికి, ప్రజలకు వ్యతిరేకి. అందుకే అని సమాధానమిచ్చారు. ఇదే సంక్షోభానికి సంకేతం?

# పంటి నొప్పికి ఇంటి చిట్కాలు..

# చిటికెలో రిలీఫ్ ఇచ్చేలా.. ఇవి ట్రై చేయండి



పంటి నొప్పి చాలా భయంకరమైన బాధ. ఇది మన రోజువారీ పనులకు అడ్డుపడుతుంది. దీనివల్ల ఏకాగ్రత దెబ్బతింటుంది, నిద్రపట్టదు, ఆహారం సరిగ్గా తీసుకోలేము. ఈ నొప్పి ఒక్కోసారి కొన్ని గంటలపాటు లేదా రోజులపాటు ఉంటుంది. దంతాల సమస్యల వల్ల వచ్చే ఈ నొప్పి నుంచి తాత్కాలికంగా ఉపశమనం పొందడానికి కొన్ని సులభమైన ఇంటి చిట్కాలు చాలా ఉపయోగపడతాయి.పంటి నొప్పి చిన్నదైనా, పెద్దదైనా భరించలేని బాధ. ఇది దంతాల సమస్యల వల్ల వస్తుంది. అకస్మాత్తుగా పంటి నొప్పి మొదలైతే, డాక్టర్ దగ్గరికి వెళ్లడానికి సమయం పట్టవచ్చు. అలాంటి సందర్భాల్లో కొన్ని సహజ చిట్కాలు బాగా పనిచేస్తాయి.పంటి నొప్పి చాలా అసౌకర్యంగా, బాధాకరంగా ఉంటుంది. సాధారణంగా దంత క్షయం, చిగుళ్ల వాపు లేదా దెబ్బతినడం వల్ల ఈ నొప్పి వస్తుంది. డాక్టర్ దగ్గరికి వెళ్లే వరకు నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని సులభమైన ఇంటి చిట్కాలు ఇక్కడ ఉన్నాయి.ఉప్పు నీటి చికిత్సఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు వేసి పుక్కిలించండి. ఇది నోటిలోని బ్యాక్టీరియాను తొలగించి, చిగుళ్ల వాపును తగ్గిస్తుంది. దీనివల్ల నొప్పి నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది.లవంగం నూనె అద్భుతంలవంగం నూనెలో యూజినాల్ అనే పదార్థం ఉంటుంది. దీనికి నొప్పిని తగ్గించే గుణం ఉంది. ఒక దూది ఉండను లవంగం నూనెలో ముంచి నొప్పి ఉన్న పంటిపై ఉంచండి. కొన్ని నిమిషాల్లో నొప్పి మాయమవుతుందివెల్లుల్లిజివెల్లుల్లిలో యాంటీబయాటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లి రెబ్బను మెత్తగా నలిపి, నొప్పి ఉన్న పంటి మీద ఉంచితే మంచి ఫలితం ఉంటుంది. ఇది నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను నిరోధిస్తుంది.ఐస్ ప్యాక్ మాయాజాలంవాపు, నొప్పి ఉంటే ఐస్ ప్యాక్ చక్కగా పనిచేస్తుంది. కొన్ని ఐస్ ముక్కలను ఒక గుడ్డలో చుట్టి, నొప్పి ఉన్న చోట బుగ్గపై ఉంచండి. ఇది వాపును తగ్గించి, నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది.ఇవి కేవలం చిన్న పాటి హోమ్ రెమిడీస్ మాత్రమే. పంటి నొప్పి తరచుగా వస్తూ భరించలేనంత నొప్పి కలుగుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు.

# ఈ విటమిన్ లోపం ఉంటే

# నిద్ర పట్టదు గాక పట్టదు.. వీటిని ఇలా భర్తీ చేయండి..



ఈ ఆధునిక ప్రపంచంలో నిద్ర పట్టకపోవడం ఒక సాధారణ సమస్యగా మారింది. ఎంతోమంది రాత్రిపూట గంటల తరబడి మెలకువతోనే ఉంటారు. ఈ సమస్యను చాలామంది ఒత్తిడి, రోజువారీ అలసట కారణమని భావిస్తారు. అయితే, నిద్రలేమికి ఇంకో ముఖ్యమైన కారణం శరీరంలో కొన్ని విటమిన్లు, మినరల్స్ లోపం కావచ్చు. ఈ సమస్యలను మనం ఇంట్లో ఉండే పోషకాహారంతో ఎలా పరిష్కరించుకోవచ్చో తెలుసుకుందాం.చాలామందికి నిద్రలేమి ఒక పెద్ద సమస్యగా మారింది. కొందరు గంటల తరబడి పడుకున్నా నిద్ర పట్టదు, మరికొందరికి పదేపదే మెలకువ వస్తుంది. ఈ సమస్యకు చాలామంది ఒత్తిడి, అలసట కారణమని భావిస్తారు. కానీ, దీనికి మరో ప్రధాన కారణం శరీరంలో కొన్ని విటమిన్ల లోపం. వైద్య నిపుణుల ప్రకారం, మంచి, గాఢమైన నిద్రకు కేవలం సుఖవంతమైన పరుపు మాత్రమే కాదు, సరైన పోషణ కూడా ముఖ్యం. కొన్ని పోషకాల లోపం వల్ల నిద్ర చక్రాన్ని నియంత్రించే వ్యవస్థ దెబ్బతింటుంది.మంచి నిద్రకు అవసరమైనవి:విటమిన్ డి: ఈ విటమిన్ మన నిద్ర చక్రాన్ని నియంత్రిస్తుంది. దీని లోపం వల్ల అలసట, నిద్రలేమి సమస్య పెరుగుతుంది. ముఖ్యంగా, ఎండ తక్కువగా తగిలేవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది.విటమిన్ బి12: ఇది మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది. దీని లోపం వల్ల నిద్రను ప్రేరేపించే మెలటోనిన్ హార్మోన్ సమతుల్యత దెబ్బతింటుంది. దాంతో నిద్ర పట్టడం ఆలస్యం అవుతుంది.మెగ్నీషియం: ఇది విటమిన్ కాకపోయినా, నిద్రతో దీనికి దగ్గర సంబంధం ఉంది. మెగ్నీషియం మెదడును శాంతపరుస్తుంది, కండరాలను రిలాక్స్ చేస్తుంది. దీని లోపం వల్ల నిద్ర నాణ్యత తగ్గుతుంది.లోపాన్ని ఎలా పూరించాలి?విటమిన్ డి కోసం ప్రతిరోజు 20 నిమిషాలు ఎండలో నిలబడండి. పాలు, గుడ్లు, పుట్టగొడుగులు తినండి.విటమిన్ బి12 కోసం పెరుగు, పాలు, గుడ్లు, చేపలు, ఆకుకూరలు తీసుకోండి.మెగ్నీషియం కోసం బాదం, అక్రోట్ లాంటి డ్రై ఫ్రూట్స్, అరటిపండు, ఆకుకూరలు, పప్పులు తినండి.అవసరం అయితే డాక్టర్ సలహా మీద సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చు.

# గుండె, మెదడు ఆరోగ్యంగా

# ఉండాలంటే ఏ విటమిన్లు అవసరమో తెలుసా..?

శరీరానికి విటమిన్లు ఎంత అవసరమో అందరికీ తెలిసిందే. కానీ గుండె, మెదడు ఆరోగ్యాన్ని ఒకేసారి మెరుగుపరిచే కొన్ని ముఖ్యమైన విటమిన్లు ఉన్నాయని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. గుండె, మెదడు మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలు. వాటి పనితీరులో చిన్న లోపం వచ్చినా మొత్తం శరీరంపై తీవ్ర ప్రభావం పడుతుంది.సాధారణంగా ప్రజలు గుండె జబ్బులు కేవలం కొలెస్ట్రాల్ లేదా అధిక రక్తపోటు వల్ల మాత్రమే వస్తాయని, మెదడు సమస్యలు ఒత్తిడి వల్ల వస్తాయని అనుకుంటారు. కానీ ఆహారంలో పోషకాల లోపం, ముఖ్యంగా కొన్ని విటమిన్ల కొరత కూడా ఈ అవయవాలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఈ లోపాల లక్షణాలు ఆలస్యంగా కనిపిస్తాయి. అప్పటికే పరిస్థితి తీవ్రంగా మారుతుంది. గుండె, మెదడు ఆరోగ్యానికి తోడ్పడే విటమిన్లు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం..విటమిన్ %దీ%12: నాడీ వ్యవస్థకు విటమిన్ %దీ%12 చాలా ముఖ్యమైనది. దీని లోపం వల్ల మతిమరుపు, అలసట, చిరాకు, గందరగోళం వంటి సమస్యలు వస్తాయి. గుండెకు కూడా ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది హోమోసిస్టీన్ అనే అమైనో ఆమ్లాన్ని నియంత్రిస్తుంది. హోమోసిస్టీన్ స్థాయిలు పెరిగితే, గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ %దీ%12 ఈ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.విటమిన్ %ణ%: విటమిన్ %ణ% కేవలం ఎముకలకే కాకుండా గుండె జబ్బులు, మెదడు పనితీరుకు కూడా అవసరమని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో, నాడీ వ్యవస్థను చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది.ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు: ఇవి మెదడుకు సూపర్‌ఫుడ్ అని చెప్పవచ్చు. ఇవి మెదడు కణాలను మరమ్మతు చేస్తాయి. జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయి. అలాగే గుండెలో రక్తం గడ్డకట్టకుండా నివారించి, రక్త ప్రవాహాన్ని సజావుగా ఉంచుతాయి.విటమిన్  శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది వృద్ధాప్య లక్షణాలను తగ్గించడమే కాకుండా, మెదడు కణాలకు నష్టం జరగకుండా కాపాడుతుంది. అంతేకాక, విటమిన్ %జు% హృదయ స్పందన రేటును నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది. ఈ విటమిన్ల లోపాన్ని చాలా మంది తేలికగా తీసుకుంటారు. కానీ ఈ చిన్న లోపాలు భవిష్యత్తులో పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. పాలు, గుడ్లు, చేపలు, ఆకుపచ్చ కూరగాయలు, గింజలు, మరియు సూర్యకాంతి

# నాయక చవితి నాడు తప్పక తినాల్సిన

# ఆకు కూర ఇది.. గణపతికి ప్రియమైనది, మనకు ఆరోగ్య



మనకు ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగించే దేవుడిగా, జ్ఞానం, శ్రేయస్సును ప్రసాదించే భగవంతుడిని గణపతిని పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. అలాగే, ఆ లంబోధరుడికి ఇష్టమైన రకరకాల వంటకాలు తయారు చేసి ప్రసాదాలు పంపిణీ చేస్తుంటారు. అయితే, వినాయక చవితి రోజున తప్పనిసరిగా ఒక ఆకు కూర వండుకుని తినాలని పెద్దలు చెబుతుంటారు. అదేంటంటే..శ్రావణ మాసం ముగిసిన తరువాత వచ్చేది భాద్రపదం.. ఈ నెల అంటే ప్రతిఒక్కరికీ ఎంతో ఇష్టమైనది. ఎందుకంటే.. భాద్రపద శుక్ల చతుర్థి నాడు జరిగే గణేష్ చతుర్థిని దేశవ్యాప్తంగా భక్తులు ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పండుగ వినాయక చవితి. మనకు ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగించే దేవుడిగా, జ్ఞానం, శ్రేయస్సును ప్రసాదించే భగవంతుడిని గణపతిని పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. అలాగే, ఆ లంబోధరుడికి ఇష్టమైన రకరకాల వంటకాలు తయారు చేసి ప్రసాదాలు పంపిణీ చేస్తుంటారు. అయితే, వినాయక చవితి రోజున తప్పనిసరిగా ఒక ఆకు కూర వండుకుని తినాలని పెద్దలు చెబుతుంటారు. అది తుమ్మికూర తినాలని అంటారు. ఈ కూర వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం..వర్షాకాలం చివరిలో శరదృతువు ప్రారంభంలో గణేష్ పండుగ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ప్రకృతి స్వయంగా తన రూపాన్ని మార్చుకునేటప్పుడు, మానవ శరీరంలో కూడా కొన్ని మార్పులు సంభవిస్తాయి. జలుబు, దగ్గు, జ్వరం వంటి ఇన్ఫెక్షన్లు సులభంగా వ్యాపిస్తాయి. ఈ సత్యాన్ని గ్రహించిన మన మునులు, ఋషులు శరీర రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడే ఆకులను ఈ సమయంలో పూజలో భాగంగా చేసుకున్నారు. వాటిలో తుమ్మికూర (ద్రోణపుష్పి ఆకులు) కూడా ముఖ్యమైనది.గణేశుడికి ద్రోణపుష్పి ఆకును సమర్పించడం భక్తి, విశ్వాసం, అంకితభావాన్ని చూపుతుంది. పూజ తర్వాత దానిని ఆహారంగా తీసుకోవడం కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు. ఇది దేవతకు సమర్పించిన వస్తువును పవిత్రమైన నైవేద్యంగా అంగీకరించే సూత్రాన్ని కలిగి ఉంటుంది. దీని వెనుక ఉన్న నమ్మకం ఏమిటంటే దేవుడికి సమర్పించబడినది శరీరానికి ఔషధం. అందువలన, ఈ అభ్యాసం మనల్ని భక్తి మార్గంలో, ఆరోగ్య మార్గంలో నడిపిస్తుంది.రోగనిరోధక శక్తి: ద్రోణపుష్పి ఆకులు వైరస్‌లను, బ్యాక్టీరియాతో పోరాడే లక్షణాలను కలిగి ఉంటాయి. వాటిని తినడం వల్ల జలుబు, దగ్గు, జ్వరాలను నివారించవచ్చు.జీర్ణక్రియ మెరుగుదల: ఇది కడుపును శుభ్రపరుస్తుంది. అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.నొప్పి నివారణ: ద్రోణపుష్పి రసం లేదా కషాయం కడుపు వాపు లేదా నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది.కాలేయ ఆరోగ్యం: ఇది కాలేయాన్ని శుభ్రపరచడంలో, దాని పనితీరును పెంచడంలో సహాయపడుతుంది.చర్మ వ్యాధుల నివారణ: ద్రోణపుష్పి ఆకుల నుండి తయారు చేసిన పేస్ట్‌ను చర్మానికి పూయడం వల్ల దద్దుర్లు, దురద, ఫంగల్ ఇన్ఫెక్షన్లు మొదలైనవి తగ్గుతాయి.మహిళల సమస్యకు: ముఖ్యంగా ఆడవాళ్లలో నెలసరిలో ఇబ్బందులున్నవారు తుమ్మికూరని తరచూ తినడం వల్ల నెలసరి సజావుగా ఉంటుంది. అంతేకాదు.. వారంలో ఒక్కసారైనా తుమ్మికూరని తింటే.. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది.గణేష్ చతుర్థి నాడు ద్రోణపుష్పి ఆకులు తినడం భారతీయ సంస్కృతిలో "ఆహారమే ఔషధం" అనే సూత్రాన్ని గుర్తు చేస్తుంది. మన పూర్వీకులు కనుగొన్న ఈ ఆచారం ఆరోగ్య దృక్పథం పరంగానే కాకుండా, భక్తి దృక్పథం పరంగా కూడా చాలా అర్థవంతమైనది. అందువల్ల పూజలో ఉపయోగించే ఆకులను తినడం ద్వారా మన శరీరాలు ప్రకృతిలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఉండేలా చూసుకోవచ్చు.ఈ తుమ్మికూర తినడం పండుగలో ఒక భాగం మాత్రమే కాదు. ఇది ఆధ్యాత్మికత, సంప్రదాయం, ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. గణేశుడికి సమర్పించిన పవిత్ర ఆకులను తినడం శరీరాన్ని బలపరుస్తుంది. మనస్సును శుద్ధి చేస్తుంది.

# రుచి మాత్రమే కాదు.. ఇది మిమ్మల్ని నిరాశ, ఆందోళన నుంచి బయటపడేసే అద్భుతం



భారతీయులుగా మనం యాలకులను విరివిగా ఉపయోగిస్తాము. స్వీట్ల నుండి టీ వరకు ప్రతి ఆహారంలో దీనిని వాడతాం. అంతే కాదు మౌత్ ఫ్రెషనర్‌గా కూడా యాలకులను వినియోగిస్తాం. కానీ మీకు తెలుసా? ఇది కేవలం రుచికే పరిమితం కాదు. మీరు ఊహించలేని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది.యాలకులు అంటే కేవలం రుచి, సువాసన కోసం మాత్రమే వాడే ఒక మసాలా దినుసు అని చాలా మంది అనుకుంటారు. కానీ యాలకులలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. వంటల్లోనే కాకుండా రోజూ యాలకులు తినడం వల్ల మన ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. యాలకుల వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి:జీర్ణవ్యవస్థకు మేలుప్రతిరోజు యాలకులను నమలడం లేదా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది కడుపులో గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి యాలకులు ఒక అద్భుతమైన సహజ చికిత్స.రక్తపోటు నియంత్రణయాలకులలో సమృద్ధిగా ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. అంతేకాకుండా, యాలకులు మనస్సు, శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడిని తగ్గిస్తాయి.ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనంక్రమం తప్పకుండా యాలకులు తీసుకోవడం వల్ల ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. నీటిలో యాలకులను మరిగించి తాగడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. యాలకుల సువాసన కూడా మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.చర్మ సౌందర్యానికియాలకులలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల చర్మానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. యాలకులు శరీరం నుండి విషపదార్థాలను తొలగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తాయి.శ్వాసకోశ సమస్యలకు పరిష్కారంవర్షాకాలంలో వచ్చే దగ్గు, గొంతు నొప్పి సమస్యలకు యాలకుల టీ అద్భుతమైన ఔషధం. యాలకులలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గొంతు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం ఇస్తాయి. అంతేకాకుండా ఇది ఉబ్బసం (ఆస్తమా), బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కూడా తగ్గిస్తుంది.పీరియడ్స్ నొప్పి నివారణపీరియడ్స్ సమయంలో తీవ్రమైన కడుపు నొప్పి, కండరాల నొప్పులతో బాధపడే మహిళలకు యాలకుల నీరు తాగడం ఎంతో ప్రయోజనకరం. యాలకులలోని యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు కండరాల తిమ్మిరిని తగ్గించి, హార్మోన్ల సమతుల్యతకు సహాయపడతాయి. కేవలం వంటల్లోనే కాకుండా, ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా యాలకులను మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది.

# వామ్మో.. పసుపు ఎక్కువగా తింటే అంత డేంజరా..? రోజూ ఎంత తినాలో తెలుసా..?



పసుపులో ఉండే కర్కుమిన్ అనే రసాయనానికి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. దీనిని కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి వ్యాధులకు, చర్మ సమస్యలకు, జీర్ణక్రియకు, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగిస్తారు. అయితే పసుపు ఎక్కువగా తీసుకుంటే ఏమవుతుందో తెలుసా..భారతీయ వంటకాల్లో పసుపుకు ప్రత్యేక స్థానం ఉంది. దాని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల వల్ల దీనిని ఆయుర్వేద బంగారం అని కూడా పిలుస్తారు. పసుపులో ఉండే ముఖ్యమైన సమ్మేళనం కర్కుమిన్. దీనికి యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది అనేక రకాల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. అయితే పసుపు ఎంత ఆరోగ్యకరమైనదైనా, దానిని అధిక మోతాదులో తీసుకుంటే కొన్ని దుష్ప్రభావాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పసుపు వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు:నొప్పి నివారణ: పురాతన కాలం నుండి బెణుకులు, వాపులు, కీళ్ల నొప్పుల చికిత్సలో పసుపును ఉపయోగిస్తున్నారు. ఆర్థరైటిస్ వంటి సమస్యలకు ఇది బాగా పనిచేస్తుంది.గుండె ఆరోగ్యం: పసుపు రక్త నాళాల పనితీరును మెరుగుపరుస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.మధుమేహం నియంత్రణ: రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో పసుపు సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి పెంపు: ఇది ఇన్ఫెక్షన్లు, కాలానుగుణ వ్యాధులను నివారించి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.అతిగా పసుపు తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు:విషపూరితం: అధిక మొత్తంలో శుద్ధి చేసిన కర్కుమిన్ లేదా పసుపును తీసుకోవడం వల్ల ఇది విషపూరితంగా మారవచ్చు. రోజుకు 5-10 గ్రాముల కంటే ఎక్కువ పసుపు తీసుకోకూడదు.జీర్ణ సమస్యలు: ఎక్కువ పసుపు తీసుకుంటే కడుపు నొప్పి, వికారం, తలతిరగడం, లేదా విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.అలర్జీలు: కొంతమందికి పసుపు అలర్జీని కలిగించవచ్చు. దీని వల్ల చర్మంపై దద్దుర్లు, దురద లేదా కడుపు నొప్పి రావచ్చు.శరీరానికి వేడి: ఆయుర్వేదం ప్రకారం.. పసుపు వేడిని కలిగించే మసాలా. అందుకే వేసవిలో దీనిని తక్కువగా తీసుకోవాలి.బరువు తగ్గడం: బరువు తక్కువగా ఉన్నవారు లేదా బరువు పెరగాలనుకునేవారు అధికంగా పసుపు తీసుకోవడం మంచిది కాదు, ఎందుకంటే ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.ఇతర సమస్యలు: డీహైడ్రేషన్, మలబద్ధకం, లేదా పొడి చర్మం సమస్యలు ఉన్నవారు పసుపును నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి మితంగా తీసుకోవాలి.రోజుకు ఎంత పసుపు తినాలి?అధ్యయనాల ప్రకారం.. రోజుకు 500 నుండి 1000 మి.గ్రా పసుపు తీసుకోవడం సురక్షితం. పసుపును మితంగా, వైద్య నిపుణుల సలహా మేరకు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. మీ ఆరోగ్యానికి సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే, వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# హై బీపీతో ఇబ్బంది పడుతున్నారా..? ఈ ఆహారాలను రోజూ తీసుకుంటే చెక్ పెట్టేయొచ్చు.



ప్రస్తుత రోజుల్లో అధిక రక్తపోటు అనేది చాలా మందిని ఇబ్బంది పెడుతున్న ఆరోగ్య సమస్య. దీని ని పూర్తిగా నయం చేయడం కష్టం అయినా.. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సహజ ఆహార పదార్థాల ను డైట్ లో చేర్చుకోవడం ద్వారా నియంత్రించవచ్చు.ప్రస్తుత రోజుల్లో అధిక రక్తపోటు చాలా మందికి ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది పూర్తిగా నయం కాకపోయినా, సరైన ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలితో నియంత్రణలో ఉంచుకోవచ్చు. రక్తపోటును అదుపులో ఉంచడానికి మందులతో పాటు కొన్ని సహజమైన ఆహార పదార్థాలు కూడా చాలా సహాయపడతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.పాలకూర (ఆకుకూరలు)పాలకూర, ఇతర ఆకుకూరల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఈ పోషకం శరీరంలో సోడియం ప్రభావాన్ని తగ్గించి రక్తపోటును అదుపులో ఉంచడానికి తోడ్పడుతుంది.బీట్‌రూట్జిబీట్‌రూట్‌లో నైట్రేట్లు ఉంటాయి. ఇవి రక్తనాళాలను విశ్రాంతి పడేలా చేసి.. రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. రోజు బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.అరటి పండుఅరటిపండులో కూడా పొటాషియం అధికంగా ఉంటుంది. రోజూ ఒక అరటిపండు తినడం వల్ల శరీరానికి శక్తి లభించడమే కాకుండా.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.సిట్రస్ పండ్లునారింజ, గ్రేప్‌ఫ్రూట్, నిమ్మ వంటి పుల్లని పండ్లలో విటమిన్ %జ% ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో రక్తపోటు సహజంగానే తగ్గుతుంది.వెల్లుల్లిజివెల్లుల్లిలో ఉండే పదార్థాలు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతాయి. ఈ నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను సడలించి రక్త ప్రవాహం సాఫీగా జరిగేలా చేస్తుంది.డార్క్ చాక్లెట్డార్క్ చాక్లెట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేస్తాయి. అయితే దీన్ని ఎక్కువగా కాకుండా.. తక్కువ మోతాదులో మాత్రమే తినాలి.అధిక రక్తపోటును అదుపులో ఉంచడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. మందులతో పాటు.. పైన చెప్పిన సహజ ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే మీ ఆహారంలో పెద్ద మార్పులు చేయడానికి ముందు తప్పనిసరిగా మీ వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోండి.

# మార్కెట్‌కు ఈవీ కిక్.. త్వరలో విడుదలకానున్న బెస్ట్ టూ వీలర్స్ ఇవే

దేశ మార్కెట్ లో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా కొనసాగుతోంది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఇవి పరుగులు తీస్తున్నాయి. కొత్త గా ద్విచక్ర వాహనం కొనుగోలు చేయాలనుకునే వారితో పాటు పాత వాహనాన్ని మార్చాలనుకునే వారు కూడా ఎలక్ట్రిక్ స్కూటర్లపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో అనేక బ్రాండ్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులో ఉన్నాయి. భారతదేశంలో అందుబాటులో ఉన్న ఉన్న ఈవీ స్కూటర్లు స్టైల్, కంఫర్ట్, మన్నిక, రేంజ్ విషయంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. మీరు కూడా ఎలక్ట్రిక్ వాహనం తీసుకోవాలనుకుంటే ఇదే మంచి అవకాశం. అలాగే మరికొన్ని స్కూటర్లు కూడా ఈ ఏడాది చివరిలో, వచ్చే ఏడాది విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మార్కెట్ లోకి రానున్న స్కూటర్ల వివరాలు, ధరను తెలుసుకుందాం.గోగోరో 2 సిరీస్గోగోరో 2 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను 2026 మార్చిలో విడుదల చేయనున్నారు. దీని ధర సుమారు రూ. 1.50 లక్షల వరకూ ఉండవచ్చని భావిస్తున్నారు. సుమారు 170 కిలోమీటర్ రేంజ్ వస్తుంది. దీనిలోని లిథియం %-% అయాన్ బ్యాటరీని ఇంట్లో చార్జింగ్ చేసుకోనవసరం లేదు. స్వాపింగ్ స్టేషన్ కు వెళ్లి క్షణాల్లో మార్పు కోవచ్చు. సుమారు 122 కిలోల బరువుంటే ఈ స్కూటర్.. టెక్నాలజీని ఇష్టపడే వారికి బాగా నప్పుతుంది. ముఖ్యంగా నగరంలో ప్రయాణానికి అనువుగా ఉంటుంది.సుజుకీ బర్గ్ మాన్ ఎలక్ట్రిక్‌సుజుకీ నుంచి బర్గ్ మాన్ పేరుతో పెట్రోల్ వెర్షన్ వెహికల్ గతంలోనే విడుదలైంది. ఆ వెర్షన్ ను ఇప్పుడు ఎలక్ట్రిక్ విభాగంలో తీసుకువస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ఈ స్కూటర్ విడుదలవుతుందని అంచనా. దీనిలో 4 కేడబ్ల్యూ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జిపై సుమారు 90 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 1.20 లక్షల వరకూ ఉండవచ్చు.ఇవి కూడా చదవండిఆధునిక ఫీచర్లు, లేటెస్ట్ టెక్నాలజీతో రూపొందిస్తున్న వెస్పా ఎలక్ట్రిక్ స్కూటర్ 2026 మార్చిలో మార్కెట్ లోకి విడుదల కానుంది. స్టైల్ తో పాటు సౌకర్యం కోరుకునే వారికి చాలా బాగుంటుంది. కేవలం 3.5 గంటల్లో బ్యాటరీని పూర్తిస్థాయిలో చార్జింగ్ చేసుకోవచ్చు. సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం



చేయవచ్చు. దీని ధర రూ. 1.70 లక్షల వరకూ ఉంటుందని అంచనా.విడా వీఎక్స్2అత్యంత తక్కువ ధరకే లభిస్తున్న ఎలక్ట్రిక్ స్కూటర్లలో విడా వీఎక్స్2 ఒకటి. కేవలం రూ. 70 వేల కంటే తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనిలో వీఎక్స్2 గో, వీఎక్స్2 ప్లస్, వీఎక్స్2 ప్రో అనే వేరియంట్లు ఉన్నాయి. వేరియంట్ల వారీగా బ్యాటరీ సామర్థ్యం మారుతూ ఉంటుంది. కాంపాక్ట్ డిజిటల్, భౌతిక కీ ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ ప్రస్తుతం మార్కెట్ లో అందుబాటులో ఉంది.గోగోరో క్రాస్ ఓవర్గోగోరో క్రాస్ ఓవర్ స్కూటర్ ఈ ఏడాది డిసెంబర్ లో విడుల అవుతుందని మార్కెట్ నిపుణుల అంచనా. దీని ధర రూ. 1.20 లక్షల వరకూ ఉండొొచ్చని భావిస్తున్నారు. పూర్తిస్థాయి సింగిల్ చార్జిపై సుమారు 111 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. విద్యార్థులు, ఉద్యోగస్తులకు చక్కగా సరిపోతుంది. అన్ని రకాల రోడ్లపై ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం చేయవచ్చు.

# పెరగనున్న క్యాబ్ చార్జీలు.. వినియోగదారులపై అదనపు భారం

ఈ మార్గదర్శకాలను మూడు నెలల్లోపు అమలు చేయాలని మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. కస్టమర్లపై అదనపు భారం పడకుండా, పోటీని తగ్గించకుండా సహేతుకమైన ఛార్జీలను నిర్ధారించడం దీని ఉద్దేశ్యం. ఇది కాకుండా డ్రైవర్ బుకింగ్‌ను అంగీకరించి ఎటువంటి..కాదేది సామాన్యుడి పై ఆర్థిక భారాలకు అనర్హం అన్నట్లు ఉన్నాయి పరిస్థితులు..ఒకప్పుడు విమానాలు..ఆ తరువాత రైళ్లు..ఇప్పుడు క్యాబ్ సర్వీసులు ఎంటా అనుకుంటున్నారా అదే డైనమిక్ ప్రైసింగ్.. యస్ ఇప్పుడు క్యాబ్ సర్వీసులకు డైనమిక్ ప్రైసింగ్ అమలులోకి వచ్చింది.. ఓలా,ఉబర్, రాపిడో సర్వీసులు పీక్ అవర్స్ లో రెట్టింపు ఛార్జీలు వేసేందుకు కేంద్ర రవాణా శాఖ అనుమతినిచ్చింది. దీంతో క్యాబ్ వినియోగదారులకు రవాణా ఛార్జీలు మరింత పెరగనున్నాయి%ొ%ఇప్పటి వరకు విమానాలు,రైళ్ల కే పరిమితమైన డైనమిక్ ప్రైసింగ్ క్యాబ్ సర్వీసులకు అమలులోకి వచ్చింది..కనీస ధరకు అదనంగా రెండు రెట్లు ఛార్జీలు వసూలు చేసుకునేందుకు ఓలా , ఉబర్ , ర్యాపిడో క్యాబ్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది%ొ%ఈ నెల నుంచి ఇది అమలులోకి వచ్చింది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱఎవశీ%: అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. రీల్స్ చేద్దామని వెళ్తే.. చివరికి జరిగిందిదే2025 మోటార్ వెహికల్ ఎగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను మార్చిన భారత ప్రభుత్వం నూతన రవాణా విధానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో గరిష్ట సర్జ్ ప్రైసింగ్ మునుపటి 1.5 రెట్ల నుండి 2 రెట్లకు పెంచింది..ఇది పీక్ గంటల్లో ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు క్యాబ్ సంస్థలు డైనమిక్ ఫేర్ (రెట్టింపు ఛార్జ్) అమలు చేసేందుకు అనుమతి ఇచ్చింది. అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో కస్టమర్లకు వెంటనే క్యాబ్ అందించేందుకు ఇది సహాయపడుతుందని చెబుతున్నారు.ఇవి కూడా చదవండివంట పాత్రలు జిడ్డుగా మారుతున్నాయా? చిటికెలో శుభ్రం చేసే డైనమిక్ ప్రైసింగ్ అంటే ఏమిటి?డైనమిక్ ప్రైసింగ్ అంటే డిమాండ్ మరియు సరఫరా



పరిస్థితులను బట్టి ధరలను మార్చే పద్ధతి. ఉదాహరణకు, రాత్రి సమయంలో టాక్సీలకు డిమాండ్ ఎక్కువగా ఉంటే, ధరలు పెరుగుతాయి. ఇది డ్రైవర్లు వినియోగదారులకు అదనపు సేవలు అందించడానికి ప్రోత్సాహకంగా పనిచేస్తుంది. ఈ మార్పు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయం గల వ్యక్తులకు భారం. ఎందుకంటే పీక్ గంటల్లో ధరలు ఎక్కువగా ఉంటాయి. సామాన్యులకు భారం తప్పదు.

## జీతం కన్నా ముందే లోన్

# ఈఎంఐ తేదీ వచ్చేస్తోందా.. ఇలా చేస్తే నో టెన్షన్

రాకేష్ ఒక కంపెనీలో సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు. బ్యాంకులో హోమ్ లోన్ తీసుకుని నగరంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసి, భార్యా పిల్లలతో జీవిస్తున్నాడు. ప్రతి నెలా అతడికి వచ్చే జీతం నుంచి హోమ్ లోన్ ఈఎంఐలు కట్ అవుతున్నాయి. మిగిలిన జీతంతో హాయిగా జీవనం సాగుతోంది. అతడికి ప్రతినెలా ఒకటో తేదీ జీతం పడుతుంది. అందుకనే 3వ తేదీని ఈఎంఐకి గడువుగా పెట్టుకున్నాడు.ఇటీవల కంపెనీలో జరిగిన మార్పుల నేపథ్యంలో జీతం ప్రతి నెలా ఐదో తేదీ జమ చేస్తున్నారు. అంటే జీతం కన్నా ముందుగానే ఈఎంఐ తేదీ వచ్చేస్తోంది. దీంతో డబ్బులు సర్దుబాటు చేయడానికి రాకేష్ తీవ్ర ఇబ్బందులు పడేవాడు. అనంతరం సహోద్యోగుల సలహాతో ఈఎంఐ తేదీని 8వ తేదీకి మార్చుకున్నాడు. ఒక్క రాకేష్ కి మాత్రమే కాదు అందరికీ ఇలాంటి అవకాశం ఉంది. అది ఎలా చేయాలనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.బ్యాంకులో రుణం తీసుకుని ప్రతి నెలా వాయిదాలు కట్టడం ప్రారంభించిన తర్వాత, ఈ వాయిదా తేదీని మార్చుకునే అవకాశం రుణగ్రహీతలకు ఉంది. కానీ దానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి.హెచ్ డీఎఫ్ సీ, ఎస్బీఐ, ఐసీఐసీఐ వంటి బ్యాంకులు ఈఎంఐ తేదీని మార్చుకోవడానికి అనుమతి ఇస్తాయి. అంటే ఈఎంఐ తేదీని రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే ఈ అవకాశం రుణకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుంది.కొందరు డిజిటల్ రుణదాతలు మాత్రం ఇలాంటి మార్పులకు అంగీకరించరు. ఎందుకంటే ఒక్కసారి మీ ఈఎంఐ తేదీని ఫిక్స్ చేశాక, ఆ ప్రాసెస్ లాక్ అయిపోతుంది. మీరు ప్రతినెలా ఆ తేదీన వాయిదా కట్టాల్సిందే.అందరు రుణగ్రహీతలకు ఇలా ఈఎంఐని మార్చుకునే అవకాశం ఉండదు. ఇప్పటికే వాయిదాలను గడువు అనంతరం కట్టి ఉంటే వర్తించదు. మీ లావాదేవీల నిర్వహణ సక్రమంగా ఉంటేనే అంగీకరిస్తారు. లేకపోతే మీ అభ్యర్థన తిరస్కరిస్తారు.ఈఎంఐ తేదీ మార్పునకు సంబంధించి బ్యాంకుల వారీగా కొన్ని నిబంధనలు ఉంటాయి. ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంట్ చార్జీలు వసూలు చేస్తారు. కాబట్టి ముందుగానే వాటిని తనిఖీ




చేసుకోవాలి.ప్రయోజనాలుజీతం పడిత తర్వాత ఈఎంఐ షెడ్యూల్ తేదీ పెట్టుకుంటే రుణగ్రహీతకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. తేదీ దాటిపోతుందనే ఒత్తిడి ఉండదు.ఆలస్య రుసుముల బాధ ఉండదు, చెక్కులు బౌన్స్ కావు. జరిమానాలు చెల్లించే అవసరం ఉండదు.క్రెడిట్ స్కోర్ పై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదు. ప్రతి నెలా సమయానికి వాయిదాలు చెల్లిస్తే స్కోర్ ఇంకా మెరుగవుతుంది.మీ బడ్జెట్ ను చక్కగా ప్లాన్ చేసుకోవచ్చు. ఈఎంఐలకు పోను మిగిలిన మొత్తంలో ఇంటిని నడుపుకోవచ్చు.క్రెడిట్ స్కోర్ పెరగడం వల్ల భవిష్యత్తులో తక్కువ వడ్డీకే ఎక్కువ మొత్తంలో రుణం పొందే అవకాశం ఉంటుంది.

# బ్యాంకు ఖాతాదారులకు శుభవార్త చెప్పిన ఆర్‌బీఐ.. కేవైసీ కష్టాలకు చెక్

భారతదేశంలో బ్యాంకింగ్ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో వచ్చిన టెక్నాలజీ మార్పుల వల్ల నగదు లావాదేవీలు సులభం అయ్యాయి. అయితే బ్యాంకుల ఖాతాదారులకు కేవైసీ అప్‌డేట్ అనేది పెద్ద సమస్యగా మారుతుంది. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేవైసీ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకుంది. కేవైసీ విషయంలో ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా కస్టమర్ వివరాలను అప్‌డేట్ చేసే ప్రాసెస్‌ను మరింత సులభతరం చేసింది. కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయాల్సిన ప్రతిసారీ మీ బ్యాంక్ బ్రాంచు సందర్శించాల్సిన అవసరం లేదని పేర్కొంది. కేవైసీ అప్‌డేట్‌కు సహాయం చేయడానికి ఆర్‌బీఐ బిజినెస్ కరస్పాండెంట్లకి అనుమతి ఇచ్చింది. ఈ బీసీల్లో ఎన్‌జీఓలు, స్వయం సహాయక బృందాలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు వంటివి ఉన్నాయి. ఇకపై మీరు సమీపంలోని అధీకృత బీసీను సందర్శించడం ద్వారా మీ కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. మీరు కేవలం మీ చిరునామా మాత్రమే మారాలని కోరుకుంటే ఒక సాధారణ స్వీయ ప్రకటన ద్వారా అడ్రస్ అప్‌డేట్ చేసుకోవచ్చని పేర్కొంది. కేవైసీ సమస్యల కారణంగా చాలా మంది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు లేదా స్కాలర్‌షిప్స్ నుంచి డబ్బు పొందడంలో జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ కొత్త వ్యవస్థ ప్రతి ఒక్కరూ తమ వివరాలను అప్‌డెటెడ్‌గా ఉండేలా చూసుకోవడంతో పాటు మరిన్ని సౌకర్యాలను పొందేలా చేస్తుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. బ్యాంకు ఖాతాదారులు దగ్గరల్లోని బీసీలను సందర్శించి కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చు.




మీ అప్‌డేటెడ్ వివరాలను అందించి బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీ ఉపయోగించి మీ గుర్తింపును ప్రామాణీకరించుకోవచ్చు. సంబంధిత రసీదు తీసుకొని మీ బ్యాంక్ నుండి నిర్ధారణ కోసం వేచి ఉండాలి. అయితే కేవైసీ అప్డేట్ గడువు ముగిసేలోపు మూడు రిమైండర్లను పంపాలని బ్యాంకులను ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ రిమైండర్లలో కనీసం ఒకటి భౌతికగా ఉండాలని పేర్కొంది. గడువు తేదీ తర్వాత కూడా బ్యాంకులు ఖాతాదారులకు లేఖలు లేదా సందేశాలతో గుర్తు చేస్తూనే ఉండాలి. గ్రామీణ మరియు సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక కేవైసీ అప్‌డేట్ శిబిరాలను నిర్వహించాలని బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది. పెండింగ్‌లో ఉన్న వివరాలను అప్‌డేట్ చేయడంతో పాటు ఇన్ యాక్టివ్ అకౌంట్స్‌ను తిరిగి యాక్టివేట్ చేయాలని కోరింది. బ్యాంకింగ్ సేవలను క్రమబద్ధీకరించడంలో ఈ-కేవైసీ కీలక పాత్ర పోషిస్తోందని, కాబట్టి ఖాతాదారులు కూడా తమ కేవైసీను అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది.

## కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి

# మోదీ సర్కార్ అదిరిపోయే శుభవార్త.. కొత్త స్కీమ్!




ఈ పథకం మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక చొరవ. ఇది ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ప్రధానంగా కంపెనీలు, ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకునేలా ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రతిగా వారికి ప్రభుత్వ సబ్సిడీ లేదా ఆర్థిక ప్రయోజనాలు..కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాల కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఇది అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది ఉపాధికి సంబంధించిన ప్రభుత్వం ప్రోత్సాహక పథకం. ఈ పథకం పేరు ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (%జుూ×%). దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది. యువత చదువుతున్నారు. కానీ ఆ తర్వాత వారు ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మోడీ ప్రభుత్వం కెబినెట్‌లో %జుూ×% పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం కింద యువతకు ఉద్యోగాలు ఎలా లభిస్తాయో, ప్రయోజనాలు ఏమిటి? ఈ పథకానికి ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చో తెలుసుకుందాం? పథకం మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక చొరవ. ఇది ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ప్రధానంగా కంపెనీలు, ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకునేలా ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రతిగా వారికి ప్రభుత్వ సబ్సిడీ లేదా ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ఈ పథకం కింద రాబోయే 2 సంవత్సరాలలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించబడతాయి. వీటిలో దాదాపు 2 కోట్ల మంది యువతకు మొదటిసారి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ పథకం 1 ఆగస్టు 2025 నుండి 31 జూలై 2027 వరకు సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తుంది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱఎవశీ%: అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి.. రీల్స్ చేద్దామని వెళ్తే.. చివరికి జరిగిందిదేఈ పథకాన్ని కేంద్ర బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకం కింద దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. దేశ ఆర్థిక వేగాన్ని వేగవంతం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలను అందించడం మరియు 'కార్మిక మార్కెట్'ను అధికారికీకరించడం వైపు ఈ పథకం ఒక ముఖ్యమైన అడుగు.ప్రయోజనం ఏమిటి? పథకం కింద మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారికి ప్రభుత్వం రెండు విడతలుగా రూ. 15,000 వరకు ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఉద్యోగంలో చేరిన 6 నెలల తర్వాత మొదటి విడత, 12 నెలల తర్వాత రెండవ విడత అందిస్తుంది. ఈ ప్రోత్సాహక మొత్తాన్ని రూ.లక్ష వరకు జీతం ఉన్న ఉద్యోగులకు కూడా అందిస్తారు.ఇది కూడా చదవండి:: రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ 20వ విడత వచ్చేది అప్పుడే..!దీనితో పాటు మరిన్ని ఉద్యోగాలను సృష్టించడానికి కంపెనీలకు 2 సంవత్సరాల పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా అందుతాయి. వారికి ప్రతి నెలా రూ. 3,000 లభిస్తాయి. మొత్తంమీద ఈ పథకం ముఖ్యంగా ఇటీవల ఉపాధి పొందిన లేదా మహమ్మారి తర్వాత నిరుద్యోగులుగా మారిన యువతకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?ఈ ప్రభుత్వ పథకాన్ని ఎవరైనా సద్వినియోగం చేసుకోవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం దీనికి ఎటువంటి అర్హత నిర్ణయించలేదు. అంటే, నిరుద్యోగులందరూ ఉపాధి పొందిన తర్వాత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

## 80 గంటల బ్యాటరీతో

# రికార్డు!.. ఈ హెడ్ ఫోన్స్ ధర ఎంతో తెలుసా?



నథింగ్ సంస్థ భారత మార్కెట్లో తన ఉనికిని మరింత చాటుకుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నథింగ్ ఫోన్ 3 తో పాటు, సంస్థ తొలిసారిగా తమ బ్రాండ్ పై రూపొందించిన హెడ్‌ఫోన్లను కూడా విడుదల చేసింది. నథింగ్ హెడ్‌ఫోన్ (1) పేరుతో విడుదలైన ఈ హెడ్‌ఫోన్లు, ఒకే ఛార్జ్‌పై ఏకంగా 80 గంటల ప్లేబ్యాక్ సమయాన్ని అందించగల సామర్థ్యంతో వినియోగదారులను ఆశ్చర్యపరుస్తున్నాయి.నథింగ్ సంస్థ తన సరికొత్త ఉత్పత్తులతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఎంతోమంది వినియోగదారులు ఎదురుచూస్తున్న నథింగ్ ఫోన్ 3 తో పాటు, సంస్థ తొలి హెడ్‌ఫోన్ నథింగ్ హెడ్‌ఫోన్ (1) ను కూడా ఆవిష్కరించింది. ఈ హెడ్‌ఫోన్ ఏకంగా 80 గంటల ప్లేబ్యాక్ సమయం అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటోంది. అత్యాధునిక ఫీచర్లు, వినూత్న డిజైన్‌తో మార్కెట్లో సంచలనం సృష్టించడానికి సిద్ధంగా ఉన్న ఈ ఉత్పత్తుల పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.నథింగ్ హెడ్‌ఫోన్ (1) ప్రత్యేకతలునథింగ్ హెడ్‌ఫోన్ (1) లో 40 మి.మీ డైనమిక్ డ్రైవర్లు ఉన్నాయి. వీటిని %ఖజుఖీ% ప్రత్యేకంగా ట్యూన్ చేసింది. ఇందులో 1040%పొూష్ట్ర% లిథియం-అయాన్ బ్యాటరీని అమర్చారు. యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ లేకుండా 80 గంటలు, %ూచీజ% ఆన్ చేసి 35 గంటల ప్లేబ్యాక్ సమయం లభిస్తుంది.రియల్-టైమ్ అడాప్టివ్ %ూచీజ%, ట్రాన్స్‌పరెన్సీ మోడ్ ఈ హెడ్‌ఫోన్ ప్రత్యేకతలు. ఛార్జింగ్ స్థితిని తెలిపే %ూజుణ% ఇండికేటర్లు, ఆన్-హెడ్ డిటెక్షన్, లో-లాగ్ మోడ్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. కనెక్టివిటీకి బ్లూటూత్ 5.3 తో పాటు 10 మీటర్ల పరిధిని కలిగి ఉంది. డ్యూయల్ కనెక్షన్లు, గూగుల్ ఫాస్ట్ పెయిర్, మైక్రోసాఫ్ట్ స్విఫ్ట్ పెయిర్ కు మద్దతు ఇస్తుంది. %ఞూ%52 రేటింగ్ తో ధూళి, నీటి నిరోధకత కలిగి, నిత్యం వాడకానికి అనుకూలంగా ఉంటుంది.ధర, లభ్యతనథింగ్ హెడ్‌ఫోన్ (1) రెండు రంగుల్లో లభిస్తుంది: నలుపు, తెలుపు. దీని ధర రూ. 21,999. అయితే, జూలై 15, 2025 నాడు రూ. 19,999 కి లభిస్తుంది. %ూదీజ% బ్యాంక్ క్రెడిట్ కార్డులు వాడిన వారికి రూ. 1250 తగ్గింపు లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, మింత్ర, క్రోమా, విజయ్ సేల్స్, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్, ఇతర రిటైల్ స్టోర్లలో జూలై 15, 2025 నుండి కొనుగోలు చేయవచ్చు.నథింగ్ ఫోన్ 3: విశేషాలుఈవెంట్‌లో నథింగ్ ఫోన్ 3 ని కూడా విడుదల చేశారు. ఇది గతంలో వచ్చిన ఫోన్ 2 కు వారసుడు. మునుపటి గ్లిఫ్ ఇంటర్‌ఫేస్ స్థానంలో గ్లిఫ్ మ్యాట్రిక్స్ తో వచ్చింది. క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8%ం% జెన్ 4 చిప్‌సెట్ తో అత్యుత్తమ పనితీరును అందిస్తుంది.నథింగ్ ఫోన్ 3 కి ఐదేళ్ల ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్లు, ఏడేళ్ల సెక్యూరిటీ ప్యాచ్‌లను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. దీని ధర రూ. 79,999 (12%+దీం256+దీ% వేరియంట్) నుండి ప్రారంభమవుతుంది. 16%+దీం512+దీ% మోడల్ ధర రూ. 89,999. ఫోన్ 3 ని ప్రీ-బుక్ చేసుకున్న తొలి కస్టమర్లకు నథింగ్ ఇయర్ (రూ. 14,999 విలువైనది) ఉచితంగా లభిస్తుంది. అదనంగా ఒక సంవత్సరం విస్తరించిన వారంటీ కూడా ఇస్తారు.